


www.voodyam.com
Estd :1999

# వుదయం

గురువారం, నవంబర్ 06, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 263 | వెల : రూ. 3.00 | పేజీలు : 12
VOODAYAM TELUGU DAILY

/VOODAYAM
Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పర్వదినం

- తెల్లవారుజాము నుంచే శివాలయాలకు పోటెత్తిన భక్తులు.
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన సిఐ బాబి.





నాయుడుపేట, నవంబర్ 05(వుదయం ప్రతినిధి): ఓం నమశ్శివాయ:... హర హర దేవా శంభో శంకర... అంటూ తెల్లవారుజాము నుంచే పవిత్ర స్నానాలు ఆచరించి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో భక్తులు తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఆచరించారు. అన్ని మాసాలలో కల్లా కార్తీక మాసం అతి పవిత్రమైనదని భక్తుల నమ్మకం. ఈ కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి పర్వదినం అత్యంత భక్తి శ్రద్ధలతో మరియు నిష్ఠ నియమాలతో భక్తులు జరుపుకుంటారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే స్వర్ణముఖి నిధులు పవిత్ర స్నానాలు ఆచరించి శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఐ బాబి తన సిబ్బందితో పటిష్ట చర్యలు చేపట్టారు. భక్తులు స్వర్ణముఖి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అగ్నిమాపక సిబ్బందిని సమన్వయం చేస్తూ సిఐ బాబి ఏర్పాట్లు చేశారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.



## ఏపీలో మొంథా తుపాను పంటనష్టం నమోదుకు గడువు పొడిగింపు

శ్రీకాకుళం , నవంబర్ 05(వుదయం ప్రతినిధి): మొంథా తుపాను పంటనష్టం నమోదుకు గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు."రాష్ట్రంలో ఈ-క్రాప్ నమోదు వందశాతం జరిగింది. తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం. ఈ-క్రాప్ నమోదు చేయలేదని జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయనకు నచ్చిన ప్రాంతానికి వస్తే.. నేనూ వస్తాను. ఈ-క్రాప్ నమోదు అయిందో లేదో చూపిస్తా" అని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. శ్రీకాకుళం జిల్లా సమీక్ష మండలి సమావేశంలో అచ్చెన్నాయుడుతో పాటు పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వములోనే

# రైతులకు న్యాయం

- ♦ 6 కోట్ల గోతాలు సిద్ధం జనవరి నుండి గోధుమపిండి పంపిణీ
- ♦ ఇప్పటివరకు స్మార్ట్ కార్డులు 92% పంపిణీ పూర్తి
- ♦ రైతులకు 50 వేల టార్పాలిన్‌లు ఉచితంగా
- ♦ ఖరీఫ్ సీజన్‌కు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ♦ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




విజయవాడ ,నవంబర్ 05(వుదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతుకు న్యాయం జరిగిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.
బుధవారం విజయవాడ సివిల్ సప్లై భవన్ లో మంత్రి నాదెండ్ల మనోహర్‌మీడియాతో మాట్లాడుతూ ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని మంత్రి నాదెండ్ల తెలిపారు. అంటే రూ. 12,200 కోట్లు విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు 4041 రైతు సేవా కేంద్రాలు, 3803 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 16700 మంది సిబ్బందితో ధాన్యం కొనుగోలు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృశ్య 6 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం దాదాపు రూ. 1670 కోట్ల బకాయిలు వదిలి వెళ్ళిందని, కొన్ని సందర్భాలలో రైతులకు చెల్లించాల్సిన ఆంబకాయలను 6 నెలలు నుంచి 9 నెలల వరకు ఇవ్వలేదని గుర్తుచేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతదాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. తేమ శాతం రీడింగ్ విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా ఒకే రకమైన కంపెనీ మిషన్లు వాడాలని నిర్ణయించినట్టు తెలిపారు. అవసరమైన చోట బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తన చేతిలోని ఫోన్ ద్వారా వాట్సాప్ లో " HI " అని మెసేజ్ చేసి ధాన్యం కొనుగోలుకు రైతు షెడ్యూల్ చేసుకున్న అవకాశం కల్పించామన్నారు.
ఇక నుంచి ప్రతినెల, ప్రతి వారం ధాన్యం కొనుగోలు పై సమీక్షిస్తామన్నారు..
ధాన్యం కొనుగోలు క్యాలెండర్
నవంబర్ 11 లక్షల మెట్రిక్ టన్నులు
డిసెంబర్ 25 లక్షలు
జనవరి 8 లక్షలు
ఫిబ్రవరి 3 లక్షలు
మార్చి 4 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధమయ్యేలా క్యాలండర్స్ తయారు చేశామన్నారు.
జనవరి నుండి రైస్ కార్డు దారులకు ఒక్కో కుటుంబానికి 1 కిలో గోధుమపిండి 18 రూపాయలకు పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2400 మెట్రిక్ టన్నుల గోధుమపిండి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.
దీపం -2 పథకం 3వ విడత లో ఇప్పటివరకు 90 లక్షల మంది లబ్ధి పొందారున్నారు. నవంబర్ 30 వరకు 3 వ విడత కొనసాగుతుందన్నారు.
మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ 2 లక్షల 39 వేల 169 మంది కుటుంబాలకు నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.
నవంబర్ మాసంలో వర్ష సూచనలు కారణంగా రైతులకు ఇబ్బంది లేకుండా 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు.
చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. . 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది అబద్ధం ప్రచారం అన్నారు.. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో సివిల్ సప్లై వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు , డైరెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

## జోగి రమేశ్ అరెస్టును వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారు

: మంత్రి సవిత




అమరావతి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): జోగి రమేశ్ అరెస్టును వైకాపా నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆరోపించారు. వైకాపా హయాంలో మాదిరిగా ఎవరినీ కూటమి ప్రభుత్వం అకారణంగా అరెస్టు చేయడం లేదని గుర్తు చేశారు. నకిలీ మద్యం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోయిందని చెప్పారు. కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలని జోగి రమేశ్ కోరడం హాస్యాస్పదమన్నారు. బాబాయి గొడ్డలి పోటు కేసును సీబీఐకి అప్పగించాలని వైకాపా ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు నమ్మడం లేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. విజయవాడ బీసీ సంక్షేమ భవన్లో మంత్రి సవిత మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం బీసీలకు తొలి నుంచీ పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. తుపాను అంతా వెళ్లాక జగన్ మోహన్ రెడ్డికి హఠాత్తుగా రైతులు గుర్తొచ్చారని విమర్శించారు.

## ఏపీలో 120 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

అమరావతి: ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లాలోని భోగాపురం, సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది.

## జగన్ పర్యటన అట్టర్‌ఫ్లాప్



మచిలీపట్నం : మాజీ సీఎం జగన్ కృష్ణా జిల్లా పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన పర్యటనలో ఎక్కడా రైతులు కనిపించలేదని చెప్పారు. మచిలీపట్నంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. జగన్ పర్యటిస్తున్న ప్రాంతాల్లో రైతులు లేక పక్క గ్రామాల నుంచి తెప్పించుకుని పబ్లిసిటీ స్టంట్లు చేశారని విమర్శించారు. పొలం గట్లపై ఫొటోలకు స్టిల్స్ ఇచ్చారన్నారు. తుపాను తీరం దాటిన తొమ్మిది రోజుల తర్వాత పరామర్శ పేరుతో రాజకీయ డ్రామా సృష్టించారని చెప్పారు."జగన్ పర్యటన ఆద్యంతం పచ్చి అబద్ధాలతో సాగింది. ఆయన మాట్లాడిన మాటల్లో ఒక్క నిజం కూడా లేదు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లేందుకే ప్రయత్నించారు. జగన్ దిగిన పొలాల్లో ఎక్కడా వర్షపు నీరు నిలిచి లేదు. పంట కాలువలను బాగు చేయడం వల్లే పంట పొలాల్లో నిలిచిన నీరు ఎప్పటికప్పుడు కాలువల గుండా వెళ్లిపోయింది. ఫలితంగా రైతులు చాలా వరకు నష్టపోకుండా చూడగలిగాం. వైకాపా ఐదేళ్ల పాలనలో కాలువల్లో చారడు మట్టి కూడా తీయలేదు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై విమర్శలు చేసే అర్హత జగన్‌కు లేదు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి
తుపాను సహాయ చర్యలపై చంద్రబాబు, లోకేశ్ ఆర్టీజీఎస్ నుంచి నిరంతరం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుపాను తీరం దాటిన మరుసటి రోజే ఏరియల్ సర్వే ద్వారా పంట నష్టాన్ని సీఎం పరిశీలించారు. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట నష్టం అంచనాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.82 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్టు ప్రాథమిక అంచనాలు తయారు చేశాం. పంట నష్టం నమోదుపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. ప్రాణ నష్టం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. తుపాను సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పని చేశారు. పని చేసే అధికారులను అవమానపర్చే విధంగా జగన్ మాట్లాడిన తీరు గర్హనీయం. వైకాపా హయాంలో క్రాప్ హాలిడే ప్రకటించిన రోజులను జగన్ గుర్తు తెచ్చుకోవాలి" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## కూటమి బలం మరింత పెరుగుతోంది

### .. జగన్ బలం తగ్గుతోంది: ఆదినారాయణ రెడ్డి

విజయవాడ: కూటమి బలం క్రమంగా మరింత పెరుగుతోందని.. జగన్ బలం తగ్గుతోందని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం కేసుల్లో అనేక మంది వైకాపా నేతలు ఇరుక్కున్నారన్నారు. ఇటీవల జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా బలం బాగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. తాము జగన్‌కు చెక్ పెట్టబోతున్నామన్నారు. ఆయనకు అధోగతి తప్పదని.. ప్రజలే ఛీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపాను ప్రజలు తరిమికొట్టారని చెప్పారు. "కేంద్రం ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నాం. పూర్వోదయ పథకం కింద మన రాష్ట్ర ప్రాజెక్టులకు కూడా నిధులు వస్తాయి. దీని కింద రూ. 65 వేల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రానికి 4 విమానాశ్రయాలు.. సాగరమాల కింద 4 పోర్టులు వస్తున్నాయి. మిగతా రాష్ట్రాల కంటే మనకే ఎక్కువ టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తున్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది. జీఎస్టీ-2 ద్వారా ప్రజలకు అనేక లాభాలు కలుగుతున్నాయి" అని ఆదినారాయణ రెడ్డి అన్నారు.

## పరకామణి చోరీ కేసుపై డిసెంబర్ 2లోగా హైకోర్టుకు నివేదిక: సీఐడీ డీజీ




తిరుపతి: పరకామణి ఆస్తుల వివరాలు ఉంటే తెలపాలని ఏపీ సీఐడీ డీజీ రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకామణి కేసు విచారణ వివరాలను వెల్లడించారు. పరకామణి ఆస్తుల వివరాలు 94407 00921 నంబర్‌కు, మెయిల్ ఐడీ adgcid@ap.gov.in కు తెలపాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసుపై డిసెంబర్ 2లోగా హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామన్నారు. కేసు దర్యాప్తునకు తితిదే సహకరిస్తోందని సీఐడీ డీజీ తెలిపారు.

## తాళ్ళపాలెం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి**



కావలి, నవంబరు 05, వుదయం ప్రతినిధి)ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయుటకు కూటమి ప్రభుత్వం చేపట్టిన విధానాన్ని వ్యతిరేకిస్తు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కావలి రూరల్ మండలం తాళ్ళపాలెం గ్రామంలో బుధవారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి మండలం పరిధిలోని తాళ్ళపాలెం గ్రామం లో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది. పట్టణంలో వైసీపీ నేత కుటుంబాన్ని పరామర్శ:కావలి వైకుంఠపురం ప్రాంత నివాసి ఇటీవల రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పాలవెల్లి పద్మనాభరెడ్డి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. సందర్భంగా కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. పద్మనాభ రెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తాము అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

## వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



అవనిగడ్డ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):ప్రభుత్వం ఈనెల నాలుగో తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేకనూరు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు బయోడైవర్సిటీ ఇన్ ఫుడ్ సేఫ్టీ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే విజయలక్ష్మి ,ఆరోగ్య పర్యవేక్షకులు కమ్మిలి తారకరామారావు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఆశ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతి అందజేయగా ఇంగ్లీషులో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి బి లాస్య, ప్రియ గెలుచుకున్నారు, ద్వితీయ బహుమతి పి కావ్య, రత్న, పావని తృతీయ బహుమతిగా పి రహీన గెలుచుకున్నారు.. తెలుగులో జరిగిన వ్యాసరచన పోటీల్లో మొదట బహుమతిగా సిహెచ్ యామిని, ద్వితీయ బహుమతిగా ఏ బాల యేసు, తృతీయ బహుమతిగా కే హర్షిత గెలుచుకున్నారు.. విజేతలకు ఆరోగ్య పర్యవేక్షకులు కే తారకరామారావు బహుమతులు ప్రధానం చేశారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు

**విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన జన్కో సెక్యూరిటీ సిబ్బంది.**



మోతుగూడెం, (వుదయం ప్రతినిధి) నవంబర్ 5అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కె.వి రాజారావు చేతుల మీదుగా బహుమతులతో పాటు క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో సూపరెంట్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు, డి ఈ బాలకృష్ణ, సెక్యూరిటీ ఇంచార్జ్ టేకి ప్రసాద్ బాబు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాంసన్ మరియు ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు,

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ చేయూత..!

అవనిగడ్డ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూత అందించారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని పిట్టలంక గ్రామానికి చెందిన కైలా శరత్ బాబు కు పూరిల్లు విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్నమైంది.బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ వారు, వంట సామాగ్రి కిట్టు, తార్పల్ పట్టా, మండలం రెడ్ క్రాస్ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బీపీటీ బియ్యం, కూరగాయలు అందించారుఈ కార్యక్రమంలో పెట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరావు, బడేవారిపాలెం పిఎసిఎస్ చైర్మన్ మర్రే గంగయ్య,మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, జీవితకాల సభ్యులు కొండవీటి సురేష్, జొన్నా రవిశంకర్ పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా వేదాద్రి, ముక్త్యాల క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



జగ్గయ్యపేట నవంబర్ 5 వుదయం ప్రతినిధి) కృష్ణానదీ తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ వంచనారసింహ క్షేత్రవై నెలకొనియున్న ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు మరియు ముక్త్యాల శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానము కు బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినమును పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పావన కృష్ణా నదిలో స్నానమాచరించి దీపాలు వెలిగించుకొని, శివాలయములో అభిషేకములు జరిపించుకొని వేదాద్రిలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారిని, ముక్త్యాలలో శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించుట జరిగినది. అదేవిధముగా వేదాద్రి దేవస్థాన ప్రాంగణములో భక్తుల సహకారముతో శ్రీ నృసింహ నామ సంకీర్తన ఏకహ భజన కార్యక్రమమును ఏర్పాటు చేయుట జరిగినది. వేదాద్రి దేవాలయమునకు విచ్చేసిన యాత్రీకులందరికి దాతల సహకారముతో అన్నదానము ఏర్పాటు చేయుట జరిగింది. భక్తులకు అవసరమైన త్రాగునీరు ఏర్పాటు చేసి, దేవస్థాన పరిసరముల నిరంతర పారిశుద్ధ్యము కొరకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగినది. వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు అధ్వర్యంలో పై కార్యక్రమములను నిర్వహించారు. శాంతి భద్రతలను ప్రత్యేకంగా పర్యవే క్షించిన పోలీస్ బృందాలు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలైన వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి, ముత్యాల భవాని ముక్తేశ్వర స్వామి వారి దేవాలయాలకు వేలాదిగా భక్తులు విచ్చేస్తారన్న అంచనాలతో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది నదిలో భక్తులు స్థానమాచరించే చోట ,దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వెళ్లే ప్రాంతాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లను చేపట్టారు.

## అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు దంపతులు



కర్నూలు నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దంపతులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరులోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు...దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు...దర్శనం అనంతరం ఎంపీ దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తిరుమలగిరి లో కొత్త బిటీ రోడ్డు ప్రారంభించిన నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



జగ్గయ్యపేట నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):బిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామం నుండి గోపినేనిపాలెం ఆర్ అండ్ బి రోడ్డువరకు బిటీ రోడ్డును డి ఎం ఎఫ్ టి నిధులతో, అంచనా వ్యయం ?1 కోటి రూపాయలతో నిర్మిం చినబీటీ రోడ్డును బుధవారంకేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నెట్టెంరఘురాం ఎమ్మెల్యే రాజగోపాల్ లు మాట్లాడుతూతిరుమలగిరి గ్రామం అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజల సౌకర్యార్థమేనని పేర్కొన్నారు. గ్రామస్థుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన ఈ బీటీ రోడ్డు పూర్తయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ రహదారి ద్వారా గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కి తరలించుకోవచ్చని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం అంతటా రహదారులు, విద్య, ఆరోగ్యం, నీటి సదుపాయాలు వంటి ప్రాథమిక వసతులను మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సమగ్ర దృష్టితో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నారని, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారని చెప్పారు.పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజల ఆశీర్వాదాలతో కూటమి ప్రభుత్వం మరింత బలపడుతుందని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

- ప్రజల సొమ్ము ఎగవేతను సహించబోమని హెచ్చరిక
- ప్రజా సొమ్ము దోపిడీకి కళ్లెం వేస్తాం
- అవినీతి అధికారులపై ఉన్నతాధికారులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఫిర్యాదు
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా




ప్రొద్దుటూరు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానం నందు ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎగ్జిబిషన్ నిధుల వసూళ్లలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మున్సిపల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు, అలాగే మున్సిపాలిటీకి రావలసిన రుసుము బకాయిల విషయాన్ని పొందుపరుస్తూ బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ టెండర్ మొత్తం రెండు కోట్ల 25 లక్షలు కాగా ఇప్పటివరకు కేవలం ఒక కోటి 46 లక్షల రూపాయలు మాత్రమే ఎగ్జిబిషన్ నిర్వాహకుల వద్ద నుండి వస్తువులు చేయబడ్డాయని మిగిలిన దాదాపు 79 లక్షల రూపాయలు బకాయిలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్య తీసుకోకపోవడం అనుచితమని ఆయన అభిప్రాయపడి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ఎగవేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను సహించబోనని స్పష్టం చేస్తూ మున్సిపల్ ఖజానాకు రావలసిన డబ్బులు పరుల జేబుల్లోకి వెళ్ళనివ్వనని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని నియమాలను తుంగలో తొక్కి ఎగ్జిబిషన్ నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ అనుకూలంగా వ్యవహరించారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పై రావలసిన దాదాపు 79 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నందు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చునని నిధుల దుర్వినియోగం జరుగుతుంటే మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం సిగ్గుచేటు అన్నారు. ప్రొద్దుటూరు ప్రజల హక్కుల కోసం అవసరమైతే తాను రోడ్డు ఎక్కి అయినా అధికారులను నిలదీస్తానని హెచ్చరించారు. బకాయిలు వసూలు చేయటంలో జాప్యం నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇర్ఫాన్ భాష కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. గతంలోనే కమిషనర్‌ను హెచ్చరించిన ఇర్ఫాన్ బాషాగతంలో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలోనే దసరా నవరాత్రుల సందర్భంగా జరగబోయే ఎగ్జిబిషన్ అనుమతులపై కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ముందస్తుగానే హెచ్చరించారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతులు ఇవ్వాలంటే పూర్తి మొత్తాన్ని చెల్లించిన వారికే ఇవ్వాలి. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరగకుండా చూడాలి అని స్పష్టంగా కమిషనర్‌కు సూచించారు.అయితే ఆ సూచనలను అధికారులు పట్టించుకోకపోవడంతో నేటి పరిస్థితికి బాధ్యత మునిసిపల్ కమిషనర్‌పైనే ఉందని ఆయన పేర్కొన్నారు.ఎగ్జిబిషన్ ముగియడానికి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండగా, ఇప్పటికే చాలా స్టాళ్లు మూతపడిన పరిస్థితి ఉందని, అయినప్పటికీ ఇంకా డబ్బులు వసూలు చేయకపోవడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు.ప్రజల సొమ్మును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ధర్మం.బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.ప్రజా డబ్బు దుర్వినియోగం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం అని ఇర్ఫాన్ బాషా స్పష్టం చేశారు.

## నేడు దగదర్తి మాలేపాటి గృహ దర్శనానికి మంత్రి లోకేష్, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, నవంబరు 05, (వుదయం ప్రతినిధి):ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు దగదర్తి మండల యువ నాయకుడు మాలేపాటి భానుచందర్ గార్ల మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించుటకై, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డితో కలసి దగదర్తి మాలేపాటి గృహానికి వెళ్ళి పరామర్శించ నున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తెలియజేశారు. కావున, కావలి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ఉదయం 9 గంటల లోపు ముసునూరు టోల్ గేట్ వద్దకు చేరుకొని అక్కడ నుండి అందరూ మంత్రి లోకేష్ తో పాటు దగదర్తి గ్రామానికి బయలుదేరవలసిందిగా కోరుచు పిలుపునిచ్చారు.

## కార్తీక పౌర్ణమి నానాలకు తుమ్మలపెంట బీచ్ కిటకిటలాడింది

**ప్రత్యేక చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం**



కావలి, నవంబరు 05, (వుదయం ప్రతినిధి):కావలి రూరల్ మండలం తుమ్మలపెంట బీచ్ కార్తీక పౌర్ణమి స్నానాలకు వచ్చిన భక్తులతో బుధవారం పోటెత్తింది. కావలి మండలం తుమ్మలపెంట బీచ్ లో భక్తుల కార్తీక పౌర్ణమి సముద్రస్నానాలు ఆచరించేందుకు ప్రతి ఏటా వెళ్తుంటారు.చేరవచ్చిన భక్తులకు కావలి డీఎస్పీ శ్రీధర్ తన సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టడమే కాకుండా తనే బీచ్ ప్రాంతంలో దగ్గరుండి పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లుచేసిన సీఐ రాజేశ్వర రావు, ఎస్సైలు తిరుమల రెడ్డి, జానకిరామిరెడ్డి పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.

## కార్తీక పౌర్ణమి వేళ జనసేన నేతల సేవా నేరతి


**5000 మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్ల పంపిణీ**



అవనిగడ్డ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సముద్ర తీరానికి స్నానాలు ఆచరించడానికి వస్తున్న భక్తుల కోసం కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు 5000 మందికి పులిహోర, వాటర్ ప్యాకెట్లను అందించారు. సముద్రం వద్ద, హంసలదీవి దేవాలయం దగ్గర అక్కడ ఇక్కడ రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరె గంగయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ లో చైర్ పర్సన్లు పూత బోయిన కరుణ్ కుమార్, కోట సుబ్బారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు , సిద్ధినేని అశోక్ నాయుడు, తోట సోమశేఖర రావు,ఇజ్జినేని శివాజీ, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్ సనక జగన్, చెన్ను వెంకటేశ్వరరావు జరుగు పోతురాజు, పుష దపు భాను, కడవకొల్లు శ్రీనివాసరావు జరుగు లక్ష్మణ టీడీపీ నేత బడే వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు రాక

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



నెల్లూరు, నవంబర్ 5, (వుదయం ప్రతినిధి):రాష్ట్ర న్యాయ,చట్టం, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు, దగదర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు నెల్లూరు ఆర్అండ్బి అతిథిగృహానికి మంత్రి ఫరూక్ చేరుకుంటారు. గురువారం ఉదయం 8 గంటలకు మైనార్టీ సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు బయలుదేరి 9.30 గంటలకు దగదర్తికి చేరుకుని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు దగదర్తి నుంచి నంద్యాలకు బయలుదేరివెళతారు అని తెలియజేశారు.

# కోటి రూపాయల ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాల్సిందే - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) టిడిపి నేతలు కోటి రూపాయల ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాల్సిందేనని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మహిళలు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల తో కలిసి ఉదయం 10 గంటలకు సుమారు కోటి రూపాయలు ఎగ్జిబిషన్ బకాయిలు ప్రజాధనాన్ని కాపాడడం కోసం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి రిలే నిరాహార దీక్ష మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలు ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన సుమారు కోటి రూపాయలు ఎగ్జిబిషన్ బకాయిలు ఎగరగొట్టేందుకు ప్రయత్నిస్తు న్నారని ప్రజాధనం కాపాడేందుకు తాము ఇల్లు వాకిలి వదిలి ఎండకు కుటుంబాలతో కలిసి బువ్వ మానేసి రోడ్లపై ప్రజల కోసం ప్రజాధనాన్ని కాపాడేందుకు కోసం రోడ్లో ఎక్కి దీక్ష చేపట్టామని పేర్కొన్నారు. జూదం, నకిలీమద్యం, అక్రమ ఇసుక రవాణా, బెట్టింగ్లు, క్యాసిను ,అమ్మాయిలు లతో టిడిపి నేతలు విలాసమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహించింది దొరసానిపల్లి చెందిన టిడిపి మండల నాయకుడు మాడెం సుధాకర్ అని చెప్పారు. రూల్స్ ప్రకారంగా చూస్తే ఎగ్జిబిషన్ టెండర్ డబ్బులు చెల్లించింతవరకు వర్క్ ఆర్డర్ ను కమీషనర్ ఇవ్వరాదన్నారు. కానీ కమిషనర్ వరద కోసం రూల్స్ ను అతిక్రమించి సుమారు ?2 కోట్ల పైన కట్టవలసిన టెండర్ డబ్బులు పూర్తిగా మున్సిపాలిటీకి కట్టకుండానే కేవలం ?25 లక్షలు కట్టించుకొని వర్క ఆర్డర్ ఇచ్చారన్నారు. సుమారు ?1కోటి రూపాయలు వరకు ఇంకా ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాల్సిందని చెప్పారు. ఎగ్జిబిషన్ మొదలుపెట్టి 45రోజులు అయిపోయిన ఇంతవరకు మున్సిపల్ ఖజానాకు బకాయి డబ్బులు ఎందుకు చేరలేదన్నారు. నిర్వాహకుడు తట్టా బుట్టా సర్దుకుని సామాన్లతో సహా ఉడగొట్టుకుని పోతున్నారని కానీ కమిషనర్ వారితో డబ్బులు వసూలు చేసుకోలేని పరిస్థితులు ఉన్నారని దీనిపై హై కోర్టులో కూడా కేస్ కూడా వేసామన్నారు. దీనిపై హైకోర్టు విచారణ చేసి డీఎంఏ కు నోటీసులు ఇచ్చిందని దీంతో డిఎంఏ మున్సిపాలిటీ పై రూల్స్ వైలెట్ చేసి ఎందుకు వర్కర్ ఇచ్చారు వెంటనే బకాయిలు వసూలు చేయాలని అధికారులకు ఒత్తిడి తీసుకొచ్చిందని చెప్పారు. మున్సిపల్ అధికారులు మాటలను లెక్కచేయకుండా బకాయిలు ఎగరగొట్టేందుకు వరద నీడలో నిర్వాహకులు దాక్కున్నారని ఆయన చెప్పారు. ప్రజాధనాన్ని దోపిడీదారులు స్వాహా చేస్తుంటే సపోర్ట్ చేయడం ఏంటని నీ నీడలో ఎందుకు పెట్టుకున్నావని, అసలు ఎమ్మెల్యే పదవికి ఎలా అర్హుడని అని ఘాటుగా ప్రశ్నించారు. ఒకటి రాజకీయ ప్రయోజనం కోసం రెండోది అందులో భాగం వస్తుందని కారణం చేతే బకాయిలు ఎగర గొట్టే వారికి ప్రోత్సహిస్తున్నారన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న క్లబ్బులను మూసి వేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని తిరిగి ప్రారంభించారని అయితే కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పి వాటిని బంద్ చేయించారన్నారు. ప్రజాధనం కాపాడేందుకు మున్సిపల్ ఖజానాలో బకాయిలు జమ అయ్యేవరకు తమ కోర్టు ద్వారా, రిలే నిరాహార దీక్షల ద్వారా నిరంతరం కృషి చేస్తామన్నారు. అప్పటికి కాకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# చేజర్ల మండలంలో ఉద్యమం లా కోటి సంతకాల సేకరణ.



ఆత్మకూరు నవంబర్ 05(వుదయం ప్రతినిధి): ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో.

చేజర్ల మండలం కన్వీనర్ బోయిళ్ల మాల కొండారెడ్డి పునూరు గంగాధర్ రెడ్డి గార్ల ఆద్వర్యం లో, చేజర్ల మండలం మడపల్లి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఇ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూనూరు బాలగంగాధర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున అరాచకాలను అరికట్టాలని కోరారు వెంటనే మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా తోరణం



ప్రొద్దుటూరు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రొద్దుటూరు శివాలయాలలో ఘనంగా జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, రాజీవ్ సర్కిల్ లోని పురాతన శివాలయం, బొల్లవరం శివాలయం, అమృతేశ్వరాలయం లో ఆలయ మూల విరాట్టు లైన శివ పార్వతులకు, సుబ్రమణ్య, విఘ్నేశ్వర స్వామి వారికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా మహిళలు విశేషంగా కార్తీక దీపాలు సమర్పించారు.

# ట్రంప్ వ్యూహం ఫలితంగా భారత్‌కు రష్యా షాక్

రష్యా చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా నిలుస్తున్నందున భారత్‌పై గతంలో అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. అయినప్పటికీ, భారత్ మిత్ర దేశానికి అండగా ఉండాలని నిర్ణయించుకుంది. అదే సమయంలో, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రష్యా చము రు కొనుగోళ్లను ఆపలేమని భారత్ స్పష్టం చేసింది. భారత్ రాజీ పడకపోవడం వలన, ట్రంప్ సర్కార్ సుంకాలను తగ్గించే విషయంలో వెనక్కి తగ్గలేదు. ఈ పరిస్థితిలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహాన్ని మార్చారు. భారత్‌పై ఒత్తిడి పెట్టడం ద్వారా ఉపయోగం లేదని భావించిన ట్రంప్, రష్యాలోని చమురు రిఫైనరీలను నేరుగా టార్గెట్ చేయడం ప్రారంభించారు. ఈ ఆంక్షలు ఈ నెల 21 నుండి అమల్లోకి వస్తాయి. ఫలితంగా, ఇప్పటికే ఇబ్బందిలో ఉన్న రష్యా చమురు కంపెనీలు మరింత ఒత్తిడిలో పడతాయని తెలుస్తోంది. తద్వారా, రష్యా ఆయిల్ రిఫైనరీలు భారత్‌కు ఎగుమతి చేస్తున్న చమురును తగ్గించే నిర్ణయం తీసుకున్నాయి. అక్టోబర్ నెల ప్రారంభ వారాలలో రోజుకు 1.95 మిలియన్ బ్యారెల్‌లుగా సరఫరా చేసేవి, చివరి వారానికి 1.19 మిలియన్ బ్యారెల్‌లకు తగ్గించబడినట్లు అంతర్జాతీయ వెసెల్ ట్రాకర్ కెప్లర్ డేటా వెల్లడించింది. ఈ నిర్ణయం రోజ్ నెఫ్ట్, లూక్ ఆయిల్ వంటి రిఫైనరీలు తీసుకున్నట్లు సమాచారం. నిపుణులు ఈ ప్రభావంపై మరింత స్పష్టత వచ్చే నెలలో తెలుస్తుందని అంచనా వేస్తున్నారు. ట్రంప్ యొక్క ఈ వ్యూహం ద్వారా, భారత్ రష్యా చమురు కొనుగోళ్లను కొనసాగించడంలో ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందని సర్కార్ అర్థం చేసుకుంటోంది. ఫలితంగా, భారత చమురు రిఫైనరీలు ఇప్పుడు రష్యా కాకుండా ఇతర ప్రత్యామ్నాయ సరఫరాదారులపై దృష్టి సారించాల్సి ఉంది. ఇప్పటికే దుబాయ్ మరియు ఇతర గల్ఫ్ దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అంతేకాదు, అమెరికా నుండి చమురు దిగుమతులను పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి.

# డీఈవో నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో మండల విద్యాశాఖ (%వీజూ%'%ా ాఖీఖీ×జజు%) నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,%వీజూ% లు సావిత్రమ్మ ,శోభారాణి ,నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,వీయస్ ముక్తియార్,నంద్యాల హరినాథ్ రెడ్డి,ఇవి సుధాకర్ రెడ్డి,చల్లా రాజగోపాల్ యాదవ్,బచ్చల ప్రతాప్,మార్తల గురివి రెడ్డి,కౌన్సిలర్ జిలాన్,వెలవలి ప్రతాప్ రెడ్డి,బయ్యపు రెడ్డి నరసింహారెడ్డి,వెలవలి మౌలాలి,కాంట్రాక్టర్ తాటి శ్రీనివాసుల యాదవ్,గంగా సుధాకర్ యాదవ్,ఈశ్వర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,రాముడు,ఇంజా లక్ష్మిరెడ్డి,చెంద్రాయుడు,యినాయతుల్లా,గుమ్మల రవిశంకర్ రెడ్డి,గౌరు వినోద్ కుమార్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి,పల్లేటి రాముడు,పగిడాల సుబ్బారెడ్డి,మండల విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# సుప్రీం తీర్పు ముందు ట్రంప్ వార్నింగ్ అమెరికా ఎకానమీకి పెద్ద షాక్?



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పోతుందని హెచ్చరించారు. ముఖ్యంగా అమెరికా సుప్రీం కోర్టు ఒక కీలక తీర్పు ఇవ్వబోతున్న సమయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల అమెరికా సుప్రీం కోర్టు, అధ్యక్షుడు ట్రంప్ చైనా, భారత్ సహా పలు దేశాలపై భారీ టారిఫ్‌లు విధించిన నిర్ణయం తన అధికార పరిధిలోకే వస్తుందా, లేక అధికారం మించి తీసుకున్న నిర్ణయమా అన్న అంశంపై విచారణ జరుపుతోంది. కోర్టు తీర్పు ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా వస్తే, అధ్యక్షుడి వాణిజ్య అధికారాలపై పరిమితులు విధించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ట్రంప్ మాత్రం కోర్టు తన అధికారాలను తగ్గించే విధంగా తీర్పు ఇస్తే, 'అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది' అని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఆయన ప్రకారం, తాను తీసుకున్న టారిఫ్ పెంపు నిర్ణయాల వల్ల అమెరికా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందని, దేశ ఆర్థిక స్థితి బలపడిందని చెప్పారు. తాజాగా జదీూ 60 వీఱఅబ్వం ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ట్రంప్, 'కోర్టు నా టారిఫ్ అధికారాలను రద్దు చేస్తే, అమెరికా ఎకానమీ గో టు హెల్ అవుతుంది' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన టారిఫ్ పాలసీ వల్ల అమెరికా స్టాక్ మార్కెట్ భారీ లాభాలను సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఇక సుప్రీం కోర్టు మాత్రం ట్రంప్ ఈ టారిఫ్ నిర్ణయాలను ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ పరిధిలో తీసుకున్నారా, లేక తన అధికారాలను మించి వ్యవహరించారా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అధ్యక్షుడిగా ట్రంప్ దాదాపు 90 దేశాలపై టారిఫ్‌లు పెంచి ప్రపంచ వాణిజ్య వాతావరణాన్ని కుదిపేశారు. ముఖ్యంగా చైనాపై 145 శాతం వరకు, భారత్‌పై సుమారు 50 శాతం టారిఫ్‌లు విధించారు. ఈ చర్యల వల్ల అమెరికా ప్రభుత్వానికి దాదాపు 90 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం లభించిందని, గత ఏడాదితో పోలిస్తే టారిఫ్ ఆదాయం 242 శాతం పెరిగిందని సమాచారం.

# శ్రీశ్రీ రవిశంకర్‌కు 'వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు 2025



భారతీయ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ గౌరవం లభించింది. బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఏఐ వరల్డ్ సొసైటీ సంయుక్తంగా ఆయనకు "వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు 2025"ను ప్రకటించాయి. గడిచిన దశాబ్దకాలంగా (2015–2025) ప్రపంచ శాంతి, సయోధ్య, మానవతా రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. "స్వార్థం, పక్షపాతం లేని శాంతి వారధి" అని ఫోరం ఆయనను అభివర్ణించింది. గతంలో జపాన్ ప్రధాని షింజో అబే, జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఐక్యరాజ్యసమితి మాజీ సెక్రటరీ జనరల్ బాన్ కీ-మూన్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పుడు వారి సరసన శ్రీశ్రీ రవిశంకర్ నిలవడం భారత దేశానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 180కి పైగా దేశాల్లో శ్రీశ్రీ రవిశంకర్ చేపట్టిన మానవతా కార్యక్రమాలు, సంఘర్షణల పరిష్కారానికి చేసిన ప్రయత్నాలకు ఈ అవార్డు అద్దం పడుతోంది. ముఖ్యంగా కొలంబియాలో 52 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ, ఎఫ్ఏఆర్సీ గెరిల్లాల మధ్య వివాదాన్ని ముగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే ఇరాక్, శ్రీలంక, మయన్మార్, వెనిజులా వంటి దేశాల్లో శాంతి స్థాపన కోసం మధ్యవర్తిత్వం వహించారు. ఆయన స్థాపించిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఫౌండేషన్ ద్వారా శ్వాస, ధ్యానం వంటి ప్రక్రియలతో మానసిక ఒత్తిడిని తగ్గించి ఎంతో మందికి ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ పురస్కారం అందుకున్న అనంతరం శ్రీశ్రీ రవిశంకర్ స్పందించారు. "శాంతి అనేది కేవలం ఒక పదం కాదు, దాన్ని ఆచరణలోకి తీసుకురావాలి. మనం భద్రతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తాం, కానీ శాంతికి తక్కువ శ్రద్ధ చూపిస్తాం. శాంతిని నెలకొల్పడం చాలా ముఖ్యం. మన సమాజంలో నెలకొన్న అపనమ్మకం, సంక్షోభాన్ని తొలగించగల నైతిక, ఆధ్యాత్మిక శక్తి మనకు అవసరం" అని ఆయన పేర్కొన్నారు. ఈ పురస్కారం ప్రపంచ యవనికపై భారత ఆధ్యాత్మిక, మానవతా నాయకత్వానికి లభించిన గుర్తింపుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# అగ్రకులాల నియంత్రణలో భారత సైన్యం..



బిహార్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రం అవుతోంది. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో భాగంగా చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అవుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. తాజాగా చేసిన వ్యాఖ్యలు పెను సంచలనంగా మారాయి. భారత సైన్యాన్ని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారాన్ని రేపాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే ఉన్న (అగ్రవర్ణాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ) దేశంలోని కార్పొరేట్ రంగం, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థలో అవకాశాలను పొందుతున్నారని పేర్కొన్నారు. భారత సైన్యం కూడా ఆ 10 శాతం మంది నియంత్రణలోనే ఉందని తీవ్ర దుమారం రేపే వ్యాఖ్యలు చేశారు. ఇక దేశంలో మిగిలిన 90శాతం మంది ప్రజలు.. అంటే వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), దళితులు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), ఇతర మైనారిటీలు వ్యవస్థలో ఎక్కడా కనిపించడం లేదని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అయితే గత ఏడాది నుంచి ప్రతిపక్షాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్న జాతీయ కుల జనగణన గురించి మాట్లాడుతూ.. ఆ గణాంకాలు తమకు అవసరమని, అవి లేకపోతే రాజ్యాంగాన్ని పరిరక్షించడం సాధ్యం కాదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎంతమంది దళితులు, ఓబీసీలు, మహిళలు, మైనారిటీలు ఉన్నారో తమకు సమాచారం కావాలని రాహుల్ డిమాండ్ చేశారు. 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే రాజ్యాంగాన్ని రక్షించలేమని తెలిపారు. అయితే.. చాలా రోజులుగా సామాజిక న్యాయ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ.. భారత సైన్యాన్ని ప్రస్తావించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఇండియన్ ఆర్మీని ఉద్దేశించి రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదేం తొలిసారి కాదు. గతంలో సైన్యాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై న్యాయస్థానాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మందలించిన సంఘటనలు ఉన్నాయి. 2022 డిసెంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో భారత్-చైనా సైనిక ఘర్షణ జరిగిన తర్వాత.. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా.. చైనా సైనికులు భారత సైనికులను కొడుతున్నారని వ్యాఖ్యానించారు.

# ఉత్తరప్రదేశ్ లోని చునార్ రైల్వేస్టేషన్‌లో ఘోర ప్రమాదం

**పట్టాలు దాటుతున్న ప్రయాణికులను రైలుఢీకొనడంతో ఆరుగురు మహిళలు మృతి**

లక్నో : ఉత్తరప్రదేశ్ లోని చునార్ రైల్వేస్టేషన్‌లో బుధవారం ఉదయం పట్టాలు దాటుతున్న ప్రయాణికులను రైలుఢీకొనడంతో ఆరుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మృతులు సవిత(28), సాధన ( 16 ) .శివకుమారి '( 12) అంజుదేవి (20). సుశీలాదేవి (60),కళావతి (50) గా గుర్తించారు. ఈ సంఘటన ఉదయం 9.30 గంటల ప్రాంతంలో జరిగింది. చునార్ స్టేషన్ నాలుగో ప్లాట్‌ఫారం వద్దకు చోపన్ ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి ఆగగానే ప్రయాణికులు దిగి ఫుట్‌ఓవర్‌బ్రిడ్జి కాకుండా పట్టాలు దాటడానికి ప్రయత్నించారు. టీపీఎల్ క్రికెట్ పోటీలు.. పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి మరిన్ని కనుగొనండి క్రీడా వార్తలు వార్తా సేవలు అంతర్జాతీయ వార్తలు రాజకీయ విశ్లేషణ కోర్సులు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు జిల్లా వార్తలు జిల్లా పర్యాటక గైడ్లు వార్తల సబ్‌స్క్రిప్షన్ టెక్నాలజీ ట్రెండ్స్ వార్తా యాప్ ప్రీమియం అదే సమయంలో హౌరా కల్కాజీ నుంచి ఎదురుగా వస్తున్న నేతాజీ ఎక్స్‌ప్రెస్ రైలు వారిని ఢీకొట్టింది.

# సంపాదకీయం

## భారంగా రీయంబర్స్‌మెంట్ బకాయిలు!

సామాజిక సేవగా అందాల్సిన విద్య సరళీకర ఆర్థిక విధానాల పుణ్యమా అని పూర్తిగా ప్రయివేటీకరించబడింది. ఫలితంగా తెలుగు నాట అనేక ప్రయివేటు విద్యాసంస్థలు కుప్పలుతెప్పలుగా వెలిశాయి.విద్య పెట్టుబడి లేని చిన్న వ్యాపారం కనుక కాస్తా కూస్తో ఆస్తులు ఉన్నవారు ఈ రంగంలో పెట్టుబడులు పెట్టారు. ప్రభుత్వాలు కూడా అప్పటివరకు ఉన్న ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల స్థానంలో ప్రయివేటు యాజమాన్యాలను ప్రోత్సహించి, విచ్చలవిడిగా అనుమతులిచ్చింది. ప్రభుత్వ విద్యారంరంగానికి ఇచ్చే గ్రాంట్లు, నియామకాలు తగ్గించి వేశాయి. ఒకరకంగా ప్రభుత్వం ఉన్నత విద్యాబాధ్యతల నుండి క్రమంగా వైదొలగుతూ వచ్చాయని చెప్పవచ్చును. అంతేకాదు, ఒకప్పుడు అన్నీ డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు ప్రభుత్వ రంగంలో మాత్రమే ఉంటే, ప్రభుత్వ వైఖరి మూలంగానే ప్రయివేటు విద్యావ్యవస్థ వేళ్లూనుకుంది. అందుకు ఉదాహరణ తెలంగాణా రాష్ట్రంలో 696 డిగ్రీకళాశాలలు ఉంటే అందులో 578 ప్రయివేటు కళాశాలలు. 256 ఇంజ నీరింగ్ కళాశాలల్లో 202 ప్రయివేటు యాజమాన్యంలోనే ఉన్నాయి.123 పార్మసీ కళాశాలలుంటే వాటిలో 103 ప్రయివేటు యాజమాన్యం లోనివే.ఈ గణాంకాలు దేన్ని సూచిస్తున్నాయి? దీంతో ప్రయివేటు, ప్రభుత్వ విద్యానాణ్యత, సౌకర్యాల మధ్య అంతరం పెరిగింది. దీంతో ప్రభు త్వ విద్యాలయాల్లో నమోదు తగ్గి, ప్రయివేటు విద్యాసంస్థల్లో నమోదు శాతం పెరిగింది.ఈదశలో అధికారంలోకి వచ్చిన వైయస్ రాజశేఖరరెడ్డి తిరిగి ప్రభుత్వ కళాశాలలకు ప్రాణప్రతిష్ట చేయడానికి బదులు అప్పటికప్పుడు ఓట్ల ప్రయోజనం చేకూరే ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం వైపు మొగ్గుచూపారు. ఫలితంగా ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు పూర్తిగా దివాళా తీయగా, పోటీలో కునారిల్లే దశలో ఉన్న ప్రయివేటు ఇంజనీరింగ్‌తో పాటు డిగ్రీ కళాశాలలకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసినట్లయింది. ప్రభుత్వ ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేయాల్సిన కోట్లాది రూపాయలు ప్రజాధనం ఫీజురీయంబర్స్‌మెంట్ పేరుతో ప్రయివేటు విద్యాసంస్థల ధారాదత్తం చేసి పడేశాడు.అయితే ఇందులో చదువకున్న కొంతమంది పేద విద్యార్థులకు ఇది మేలు కూర్చిన మాట వాస్తవం. కానీ పేదల ఆస్తిగా అభివృద్ధి చెందాల్సిన ప్రభుత్వ కళాశాలల్ని గాలికి వదిలిన ఫలితంగా ఫీజురీయంబర్సమెంట్ సంక్షోభం దశకు చేరుకుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం 2015లో "తెలంగాణా రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఫీజు రీయంబర్స్ మెంట్" అనే వ్యవస్థను దీనికోసం ఏర్పాటు చేసింది.అయితే మూతపడ్డ ఇంజనీరింగ్ కళాశాలలను అద్దెకు తీసుకుని ఈయన గురుకులాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మందగించింది. వైఎస్సార్ ఉన్నత విద్యావ్యవస్థను, కేసీఆర్ ప్రాథమిక విద్యావ్యవస్థ మనుగడను తమ అనాలోచిత నిర్ణయాల వలన దెబ్బతీసినట్లయింది. కేసీఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన కాలంలోనే ఒక్కో ప్రయివేటు కళాశాలకు కోట్లాది రూపాయల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పోగుపడ్డాయి. తప్పనిసరి పరిస్థితుల్లో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ పథకం కొనసాగించాల్సిన అనివార్యత చోటుచేసుకుంది. అయితే ఇక్కడ కొనసాగించ డమంటే బంద్ చేయాలని ఉద్దేశం కాదు, దాన్ని అమలును పూర్తిగా పట్టించు కోకపోవడం వల్ల పథకమే పతానవస్తకు చేరింది. ఇప్పటికీ ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. "కన్నతల్లికి కూడు పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా" అన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీల్లో చదివేవారి ఫీజు బకాయిలు విడుదల చేసింది. కానీ, ఇక్కడ ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు మాత్రం విడుదల చేయకపోవడం శోచనీయం.ఇప్పటికే 10వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రయివేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని సమాచారం. ఏడాదిన్నర కాలంగా ప్రయివేటు విద్యా సంస్థలని సర్కార్ ఏదోవిధంగా బుజ్జగిస్తూ వస్తున్నది. అయినప్పటికీ తమ బకాయిలు చెల్లించకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో ప్రయివేటు కళాశాలల యాజమాన్యం బంద్‌కు పిలుపునిచ్చింది. విద్యార్థుల పరీక్షల ముందు ప్రతియేటా ఇలా చేయడం కూడా సరైంది కాదు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత కూడా యాజమాన్యాలపై ఉంది. ఎందుకంటే, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో హాల్‌టిక్కెట్లు, పై చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఆ భారమంతా ఇప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు మోయాల్సి వస్తున్నది. ఇది కూడా సర్కార్ గమనించి పరిష్కరించాల్సిన అంశం. కార్పోరేట్ స్థాయి సంస్థలు తప్ప, చిన్న చిన్న ప్రయివేటు విద్యాసంస్థలకు రూ.ఐదు కోట్లు, పెద్ద సంస్థలైతే పది కోట్ల ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం బకాయిలు చెల్లించడం తలకు మించిన భారమే కావచ్చు! కానీ ఇచ్చిన హామీ ప్రకారం విడతల వారిగా రూ.600కోట్లు చెల్లిస్తామని చెప్పి విస్మరించడం బాధ్యతారహిత్యం. దాంతోనే యాజమాన్యాలు మళ్లీ సమ్మెబాట పట్టాయనడంలో సందేహం లేదు. అలాగే గతంలో ఉన్నవి చెల్లించబోమని, కొత్త బకాయిలకే తమ బాధ్యత అని చెప్పడం కూడా సరైందికాదు. ప్రభుత్వమంటే నే మంచీచెడులు అన్ని చూడాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ప్రభుత్వ నేతలో అది లోపించందని అర్థమవుతున్నది. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యం కూడా విషమపరిస్థితులనే ఏదుర్కొంటున్నాయి. తమవద్ద ఉన్న వందలాది మంది బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది వేతనాల చెల్లింపునకు స్థిరాస్తులు తెగనమ్ముకుంటున్న పరిస్థితి. ఇలాంటి స్థితిలో ఫీజురీయంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఇచ్చే ఉపశమనంపై లేపనం లాంటిదే గాని పూర్తిగా స్వాంతన చేకూర్చే చర్య కూడా కాదు!? దీర్ఘకాలిక సామాజిక అభివృద్ధి ప్రణాళిక లేని ఇలాంటి డొల్ల పథకాల డొల్లతనాన్ని, పాలకుల ఆలోచనల్లోని అవిటితనాన్ని బహిర్గత పరుస్తున్నది. ప్రస్తుతం ప్రభుత్వ విద్యావ్యవస్థ ఎప్పుడో దెబ్బతిన్నా ఈ ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలతో ప్రయివేటు విద్యావ్యవస్థ పతనం అంచుపై వేలాడుతోంది.అటు ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కాకపోవడం, ఇటు ప్రయివేటు విద్యావ్యవస్థ కూడా దెబ్బతింటుండంతో ఇక ప్రభుత్వం సాధించేదేమిటి? భావి భారత విద్యార్థులకు గాలికొదిలేయటమే కదా! ఇప్పటికైనా ప్రయివేట విద్యా వ్యవస్థ స్థానంలో ప్రభుత్వ ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. దీంతోపాటు, ప్రభుత్వ కళాశాలలను అన్ని సౌకర్యాలు, ఆధునిక కోర్సులు, పూర్తి ప్యాకల్టీతో పునరుద్ధరణ చేయాలి. పేదలకు అవసరమైన నాణ్యమైన, ఉన్నత విద్యా అవకాశాలు ప్రభుత్వ రంగంలో నే ఉచితంగా అందుబాటులోకి తేవాలి. ఇకనైనా ఫీజురీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీలాంటి కార్పోరేట్ సంస్థలను బలోపేతం చేసే విధానాలకు బదులు, అవే నిధులతో ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ బడులు ఆధునీకరణ చేయడం ద్వారా దీర్ఘకాలిక నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందే అవకాశం ఉంటుంది.

# మధుమేహ రాజధాని భారత్!


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో మధుమేహం లేదా డయాబెటిస్ అత్యధికంగా విస్తరించి ఉన్న దేశంగా భారత్ మరో చరిత్రను సృష్టించడంతో పాటు "ప్రపంచ మధుమేహ రాజధాని భారత్" అనే ప్రతికూల ఖ్యాతిని మూటగట్టుకుంటున్నది. "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 40 ఏండ్లు దాటిన ప్రతి 8 మంది వయోజనుల్లో ఒక్కరు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. డయాబెటిస్ రుగ్మత "ఓ నిశ్శబ్ద విధ్వంసం"గా రూపాంతరం చెందుతున్నది. భారత్‌లో అత్యధికంగా 100 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015 వివరాల ప్రకారం 60 శాతం మంది పిల్లల్లో షుగర్ లెవల్స్ సాధారణం కన్న అతిగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ రుగ్మత వల్ల మానవాళిపై అత్యంత సామాజిక ఆర్థిక భారం పడుతున్నది. భారత్‌లోని గోవా(26.4%), పుదుచ్చెరి(26.3%), కేరళ (25.5%) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా మధుమేహం ఉన్నట్లు తేలగా, యూపీలో అత్యల్పంగా 4.8 శాతం మాత్రమే ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందువల్లనే గోవా/కేరళ రాష్ట్రాలను "భారత మధుమేహ రాజధానులు"గా పిలుస్తున్నాం. కేవలం ఢిల్లీ మహానగరంలోనే 29.8 లక్షల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని విశ్లేషించబడింది. దేశ మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు మూడవ వంతు పట్టణాల్లోనే ఉన్నారని, గ్రామీణుల్లో డయాబెటిస్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. ప్రపంచ మధుమేహ మాసం–2025 ఇతివృత్తంగా "మధుమేహం – శ్రేయస్సు (డయాబెటిస్ – వెల్–బీయింగ్)" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న "ఫ్రెడ్రిక్ బాంటింగ్" గౌరవార్థం వారి జన్మదినం సందర్భంగా 14 నవంబర్ రోజున "ప్రపంచ డయాబెటిస్ దినం" పాటిస్తున్నాం. మధుమేహ వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నియంత్రణ మార్గాలు, చికిత్స విధానాల పట్ల అవగాహన కలిగిస్తూ "మధుమేహ నిశ్శబ్ద విధ్వంసాన్ని" ఆపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. భారత్‌లో మధుమేహం కోరలు చాచడానికి ప్రధాన కారణాలుగా ఆర్థిక/పోషకాహార మార్పులు, స్థూలకాయం, అధిక కాలరీలు/కొవ్వులు/షుగర్స్ కలిగిన ఆహారాలను లొట్టలేసుంటూ తినడం, ఇన్సులిన్ నిరోధకత, శారీరక శ్రమ లోపించడం, సంపన్న జీవనశైలిని కౌగిలించుకోవడం, అధిక పని భారం, మానసిక ఒత్తిడి పెరగడం, ఫాస్ట్/జంక్ ఫుడ్ తినడం, పొగ/ఆల్కహాల్ తాగడం లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. మధుమేహ భూతాన్ని తరమడానికి జీవనశైలిలో సానుకూల మార్పులు చేసుకోవడం ప్రధానమైనది. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ కనీసం 30 నిమిషాలు చేయడం, పొగ/ఆల్కహాల్ తాగడాన్ని మానుకోవడం, గంటల తరబడి కూర్చొని నిశ్చల స్థితిలో పని చేయడాన్ని తప్పించడం, వైద్యుల సలహాలను తరుచుగా తీసుకోవడం, షుగర్ పరీక్షలను చేయించుకోవడం లాంటి మార్పులు చేసుకోవాలి. మధుమేహం మూడు రకాలుగా కనిపిస్తుంది. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గెస్టేషనల్ (గర్భిణి స్త్రీల్లో) డయాబెటిస్ అనే మూడు రకాల మధుమేహ వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. టైప్ 1 మధుమేహం చిన్నతనంలోనే రావచ్చు. దీనిని నిరోధించలేము. నియంత్రించగల టైప్ 2 డయాబెటిస్ వ్యాధి 40 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడ్డారని తెలుస్తున్నది. శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల కాకపోవడం లేదా అవసరానికి మించి షుగర్స్ తినడం వల్ల మధుమేహం ప్రారంభమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్, కాళ్లు చేతి భాగాల తొలగింపు, బిపీ, పుండ్లు మానకపోవడం, దాహంగా ఉండడం, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, బలహీనంగా ఉండడం, అలసట, మానసిక ఉద్రిక్తతలు, కంటి చూపు మందగించడం, నాడీమండలం ప్రభావితం కావడం, మూత్ర పిండాలు చేడు పోవడం, కంటి చూపుపై ప్రభావం పడడం, వినికిడి సమస్యలు ఉత్పన్నం కావడం, కాళ్ల ఇబ్బంది, అల్జీమర్స్ వ్యాధి రావడం, చర్మ/చిగుర్లలో ఇన్‌ఫెక్షన్స్ లాంటి తీవ్రమైన జబ్బులు లేదా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఒకసారి డయాబెటిస్ నిర్ధారణ అయితే జీవితకాలం దానిని పెరగకుండా అదుపులో ఉండే విధంగా నియంత్రించుకోవడమే ఏకైక మార్గంగా తెలుస్తున్నది.

ఇలాంటి జీవనశైలి రుగ్మతలు దరికి చేరకుండా చూసుకోవడమే ఉత్తమం. చాప కింద నీరులా "సైలెంట్ కిల్లర్" రూపంలో ప్రపంచ మానవాళిని కుదిపేసేందుకు సిద్ధంగా ఉన్న మధుమేహాన్ని దగ్గరకు రాకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉందాం, డయాబెటిస్‌ను కట్టడి చేద్దాం.

# పర్యావరణ పరిరక్షణ ఏదీ?



అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీ వల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం మరియు వనరులను పరిరక్షించడానికి తగిన విధానాలను అనుసరించలేక పోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది.ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం.అడవుల నరికివేత, భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించి పోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి.పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు, వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి.వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరువు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి.వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించక పోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది.కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలుతున్నాయి.

శరీరంలో విష పదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి.అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి.పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.

ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం స్వంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు: పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవనశైలిని నవరించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు.శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి.ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చు.పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం, మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి.అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, మరియు ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించ గలుగుతాం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# స్త్రీ స్వరానికి కొత్త స్వరం

ఈ దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు.. అది భావోద్రేకం, భక్తి, ఒక మతం. కానీ ఆ మతంలో ఇన్నాళ్లూ పూజారులు పురుషులే. బ్యాట్ ఎత్తే హక్కు మగవాళ్లకే, చప్పట్లు కొట్టే బాధ్యత ఆడవాళ్లకే అనే మౌన ఒప్పందం మన సమాజం రాసుకుంది.కాలం మారినా ఆ గీత మాత్రం అలాగే ఉంది. కానీ ఈ రోజు ఆ గీత దాటిన క్షణం. ఆ మైదానంలో మహిళల చేతుల్లో మెరుస్తున్న ప్రపంచకప్ కేవలం ట్రోఫీ కాదు. అది శతాబ్దాల నిశ్శబ్దానికి సమాధానం, సమానత్వానికి ఒక ధైర్య ప్రకటన. మహిళల ప్రపంచకప్ విజయం అనేది కేవలం క్రీడా వేదిక మీద గెలుపు మాత్రమే కాదు. శతాబ్దాలుగా నిలిచిన సాంస్కృతిక నిబంధనపై సూటిగా దూసుకు పోయిన ఒక ధైర్య ఘోష. అమ్మాయిలను ప్రకృతి చేసినట్టు 'బలహీనులు' అనే ముద్ర వేసి క్రీడలకు దూరం పెట్టాం. కానీ ఇవాళ మనమే గీసుకున్న గీత దాటి మన ఆడ బిడ్డలు ప్రపంచానికి ముఖ్యంగా మన దేశానికి ఒక పాఠం నేర్పారు. కానీ ఈరోజు ఆవిడలు, ఆ కూతుర్లు, ఆ అక్కలు తమ చేతులతో ప్రపంచకప్ ఎత్తి నప్పుడు, కళ్లలో తారల్లా వెలిగింది ఒక బాధ, ఒక ఆనందం. భారత దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు. ఇది ఒక సామాజిక నిర్మాణం. ఇది ప్రతి ఇంట్లో నదిలా ప్రవహించే భావోద్వేగం. చాలామందికి పుట్టినప్పుడే నిర్ణయించబడే 'అబ్బాయిల స్వప్నం'. అలాంటి కప్ మన మహిళా జట్టు గెలిచినప్పుడు నాలో ఏదో తెలియని ప్రజాస్వామ్య వెలుగు సమానత్వ వెలుగు కళ్ల నిండా నిండుకుంది. ఒక బాలిక బ్యాట్ పట్టుకునప్పుడు దాన్ని కల కంటే అనవసర ధైర్యం అన్న వాళ్లు.. ఆమె పరుగులు తీస్తూ రన్స్ స్కోర్ చేసేప్పుడు కొంచెం కూడా గృహస్త లక్షణాలు లేవని మర్చిపోయిందని విమర్శించిన వాళ్లు.. ఆమెకి చెమట పట్టినప్పుడు 'పాపం..అమ్మాయే కదా' అని జాలి పేరుతో అడ్డుకున్న వాళ్లు మన మధ్య మన ఇళ్లలోనే ఉన్నారు.. నిజం కాదా? అమ్మాయిల కలలకు స్టేడియం వెలుగులు ఒక కల కదా! వంటగది దీపమే సరిపోతుందని ఎంతమంది తమ కూతుళ్లను ఆపి ఉంటారు? సౌత్ ఆఫ్రికన్ క్రీడాకారిణి కొట్టిన బంతిని క్యాచ్ పట్టేప్పుడు స్క్రీన్ మీద చూసాను ఒక చిన్నారి ఆనందంతో ఎగు రుతూ గెంతుతూ కనిపించింది. అది కేవలం ఒక విజయానందం కాదు. తన భవిష్యత్తు తలుపు తెరుచుకున్న శబ్దం ఆమెకి ఎవరో చెబుతున్నట్టు కనిపిస్తుంది. మైదానంలో ట్రోఫీ ఎత్తిన అమ్మాయిలని చూస్తే కంట్లో కన్నీరు, మనసులో గర్వం, వాళ్ల కళల్లో నుంచి గతం కన్నీరై కారి ఉంటుంది. ఉదయం 4 గంటలకు లేచి ప్రాక్టీస్ చేసిన అమ్మాయిలు.. ఒకే కిట్‌ని ఇద్దరు పంచుకున్న రోజులు...'ఇవి మగవాళ్ల ఆటలు' అని తల్లిదండ్రుల అన్న మాటలు.. బట్టల కన్నా బ్యాట్ ఖరీదు ఎక్కువగా అనిపించిన సమయాలు. ఆడవాళ్లు ఆడే ఆటకాదిదీ అని వెక్కిరించి క్షణాలు.. ఇవన్నీ వాళ్ల ముందు ఆ క్షణం కనిపించి ఉంటాయ్. అయినా వాటి అన్నింటిని దిగమింగుకొని గెలుపును జయించారు వాళ్లు.. అమెరికా 'టైటిల్ తో పిల్లలకి సమాన క్రీడా హక్కు ఇచ్చింది. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ సమాన వేతనం అమలు చేశాయి. ఇంగ్లండ్ పాఠశాలల్లో మహిళా క్రీడలు తప్పనిసరి చేసింది. కానీ మనం? ఇన్నాళ్లూ ప్రేరణ ఇచ్చాం.. చేయాలి గెలవాలి అన్నాం.. కానీ సమాన అవకాశం మాత్రం ఇవ్వలేదు. అంత ఎందుకు? సెమిస్‌లో మ్యాచ్ గెలిచి ఈ కప్పు గెలవడానికి కారణమైన ఓ క్రీడాకారిణిని తన దేవుడిని తలచుకున్నందుకు ట్రోల్ చేసి నానా బూతులు తిట్టాం.. ఇప్పుడు మనం గమనించాల్సిందీ.. ఈ విజయం మనకిచ్చిన ప్రశ్నలు ఏంటి అని? మన స్కూళ్లలో అమ్మాయిలకూ, అబ్బాయిలకు మైదానం ఉందా? ఉంటే సమానంగా ఉందా? మహిళా జట్లకు స్పాన్సర్‌లు ఇచ్చే లెక్కకట్టే విలువ ఎప్పుడు సమానమవుతుందని? గ్రామీణ బాలికల శ్రమకు తగిన వేదిక మనం ఎప్పుడు నిర్మిస్తాం? గెలిచినప్పుడు ఆ ఒక్కరికే భూమి, పైకం ఇచ్చి పబ్లిసిటీ చేసుకోవటమేనా? ఇలాం టివన్నీ ఆలోచించాలి మనం.. ప్రపంచకప్ ట్రోఫీ వాళ్ల చేతులలో అద్భుతంగా మెరుస్తూ ఉండచ్చు. కానీ అది 4 దశాబ్దాల కల.. ఇన్నేళ్ల నిశ్శబ్ద పోరాటం. వాళ్లను నమ్మి పంపిన తల్లితండ్రుల విశ్వాసం. వాళ్ల చెమటతో రాసుకున్న గీతలు. సమాజపు చూపుల్ని తట్టుకున్న ధైర్యం. ఈ గెలుపుతో మన సంస్కృతికి కొత్త అర్థం వచ్చిందనీ గట్టిగా చెప్పగలను. సంగీత వాయిద్యాలే స్త్రీల చిరునామా అన్నచోట వీణ పక్కన బ్యాట్ కూడా ఇపుడు ఆడవాళ్లకి హక్కు అవుతుంది. అమ్మాయిల అడుగులు తక్కువ శబ్దం చేస్తున్నా కూడా అవి దేశాన్ని ముందుకు నడిపే శక్తి అవుతాయి. ఇక మీదట.. అమ్మాయి మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు దానిని 'ధైర్యం' అని ముద్రిం చకండి. అది కూడా ఆమె హక్కు. క్రికెట్ కేవలం మగ వాళ్లకే అన్న భావనని పటాపంచలు చేసిన ఈ స్త్రీలు సమాన హక్కులకు ప్రతినిధులుగా క్రికెట్ బాషలోనే మాట్లాడి పితృస్వామ్య ముఖం మీద చాచికొట్టారు. వాళ్లు గొంతెత్తి చెప్తున్నారు. ప్రపంచాన్ని గెల వకుండా మమ్మల్ని ఎవరూ ఆపలేరు.. ఒకటి మాత్రం నిజం 'అమ్మాయిల కలలను చిన్నగా చూడడం అంటే దేశ కలనే చిన్నచేయడమే'. దేశం ఈ రోజు క్రికెట్ ప్రపంచకప్ గెలిచింది. కానీ రేపు? ఈ దేశం ఈ క్రీడలోనైనా, ఇతర క్రీడల్లోనైనా అమ్మాయిలు గెలిచే కల కని దానిని సాకారం చేసుకునేందుకు మౌలిక అవసరాలు అన్నీ ఆడే అమ్మాయిలకు కల్పించాలి.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

□ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి)ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా, నాగర్ కర్నూల్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు గాను, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ ఉన్నతాధికారులు మరియు సంబంధిత శాఖలతో బుధవారం నాడు ఎమ్మేల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడెక్కడ వర్షపు నీరు కాలనీల్లోకి చేరిందో గుర్తించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి త్వరితగతిన స్పందించి నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన చోట శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఇకముందు ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించండి...

ఎన్ ఎం సి కాంగ్రెస్ నాయకులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి),జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్ ఎం సి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కలిసి జూబ్లీహిల్స్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కలపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# రేషన్ బియ్యానికి రెక్కలు సరిహద్దులు దాటుతున్న నియంత్రణ కరువు.?



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలలో రేషన్ బియ్యానికి రెక్కలొచ్చి యదేచ్ఛగా సరిహద్దులు దాటుతున్నాయి. నిరుపేదలు రెండు పూటలా కడుపునిండా తినాలని లక్ష్యంతో ప్రభుత్వం అందించే ఆహార భద్రత పథకం అధికారుల నిర్లక్ష్యంతో అభాసు పాలవుతుంది. అధికారుల వైఫల్యం అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుందని. గతంలో అందించిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయని దాని స్థానంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు కడుపునిండా తినిపించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. ఇది కాస్త అక్రమార్కులకు అన్ని విధాలుగా కలిసి వస్తు డబ్బులు ధమాకా రూపంలో అక్రమార్జన అందిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి పేదలకు అందాల్సిన బియ్యం ఒక్కదారి పడుతున్న ఎవరికి పట్టడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు దీంతో కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పిడిఎస్ బియ్యంతో అక్రమ దందా చేస్తున్నారు వ్యాపారులు లబ్ధిదారులను టార్గెట్ చేసుకొని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ లబ్ధి పొందాలని సంకల్పంతో యదేచ్ఛగా కొనుగోలు చేస్తూ రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో దొడ్డు బియ్యాన్ని సన్నబియంగా మార్చి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో ఖర్చు తక్కువ లాభం ఎక్కువ వస్తుందని వివిధ రకాల ఆలోచనతో అక్రమార్కులు తమ లక్ష్యాన్ని సులువుగా సాధించే అవకాశం కలిగిందని ఇంత జరుగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మహాదేవపూర్ మండలం కాలేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన తోపాటు మేడిగడ్డ బ్యారేజీ వంతెనను ఆసరాగా చేసుకుని రాత్రి సమయంలో బొలెరో, ద్విచక్ర వాహనాలు ఉపయోగించి బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారని, వాహనాలు పట్టుబడిన క్రమంలో కొందరు సూత్రధారులు వారిని తప్పించేందుకు తెర వెనుక మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.

# కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్

ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మాజీ మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర. శివ కుమార్ గౌడ్

మేడిపల్లి నవంబర్ 05.(వుదయం ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్ లోని న్యూ శ్రీరామ్ నగర్ కాలనీ లోగల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ని బుధవారం స్థానిక మాజీ కార్పొరేటర్ కుర్ర.శాలిని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర. శివకుమార్ గౌడ్ లు పాల్గొని కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో ముఖ్య భూమిక పోషించిన ఆలయ కమిటీ సభ్యులను, ముఖ్యంగా కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ....ప్రజా సేవ చేయడానికి పదవులతో సంబంధం లేదని, పదవులు కేవలం అలంకరణ ప్రాయం మాత్రమే అన్నారు. తాము నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారికి కావాల్సిన అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యం అని అన్నారు. తాము పదవిలో ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ.... వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే వరకు కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం లో సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, శ్రీ సీతారామాంజనేయ స్వామి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేండ్లగూడలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



జన్నారం,నవంబర్ 5(వుదయం ప్రతినిధి) జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు.కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రోజున ఆ గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామ ఆలయంలో దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై నేడు అవగాహన కార్యక్రమం

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి)ఈ నెల 6న గురువారం మధ్యాహ్నం 1 గంటకు ఎస్.ఆర్ .గార్డెన్ ఫంక్షన్ హాల్ నారాయణపేట, (పాత జిల్లా ఆసుపత్రి పక్కన) బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పూజారులు,పాస్టర్స్, ఖ్వాజీలు, జిల్లా లోని ఫంక్షన్ హాల్ యజమానులు. టెంట్ హౌస్ యజమానులు, సౌండ్ సిస్టమ్స్,డీజే నిర్వాహకులు, క్యాటరింగ్ యజమానులు,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అందరు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పైన పేర్కొన్న వారందరు ఈ అవగాహన సమావేశానికి తప్పక హాజరు అయ్యి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఏడుపాయలలో కార్తీక దీపారాధన



పాపన్నపేట, నవంబర్:5(వుదయం ప్రతినిధి)తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయలలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం దేవస్థాన ఈఓ ఆధ్వర్యంలో లక్షదీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దేవస్థానం వద్ద దీపారాధన కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతినెలా పౌర్ణమి నాడు నిర్వహించే పల్లకీసేవ వైభవంగా జరిగింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి పైన ఆలయ పురః వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. దుర్గమ్మ నామ స్మరణతో ఏడుపాయల పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి వారి మొక్కులను చెల్లించుకున్నారు. సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## సత్తుపల్లి లోని కిష్టారం ఓసి ని సందర్శించిన జిఎం సత్తుపల్లి చింతల శ్రీనివాస్

సత్తుపల్లి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) సింగరేణి సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సత్తుపల్లి లోని కిష్టారం ఓసి షిఫ్ట్ ప్రారంభంలో ఉద్యోగులను కలిసి సంభాషించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థలో సత్తుపల్లి 12వ ఏరియాగా ఆవిర్భవించి నూతన సత్తుపల్లి ఏరియా కు తనను జిఎంగా అపాయింట్ చేసుకున్నందుకు సి అండ్ ఎండి బలరాం నాయక్ కి, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి సూర్యనారాయణ కి, డైరెక్టర్ (పి%ఉ%పి) కె వెంకటేశ్వర్లుకి, డైరెక్టర్ ఈఎం తిరుమల రావు కి అలాగే డైరెక్టర్ గౌతమ్ పొట్రు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిఎం మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియాను ముందంజ లో ఉంచేందుకు మీరందరూ సహాయ సహకారాలు ఇవ్వాలని ఆకాంక్షించారు మరియు కిష్టారం ఓసి కి నిర్దేశించిన 28 లక్షల వార్షిక ఉత్పత్తి ని రక్షణ తో సాధించాలని కోరినారు. అలాగే పరిసర ప్రాంతాల పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు మరియు గనిని సందర్శించి ఉత్పత్తికి మరియు రక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. తదనంతరం అధికారులు, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ కిష్టారం ఓసి ఏజీఎం ఎం వి నరసింహారావు ప్రాజెక్టు ఇంజనీరు జి వెంకటేశ్వరరావు కాలరీ మేనేజర్ రామకృష్ణ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ కిశోర్ కుమార్, ఐ యన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ టి క్రాంతికుమార్, ఐ యన్ టి యు సి పిట్ సెక్రటరీ బాలాజీ, వెల్ఫేర్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, అధికారులు మరియు ఇతర యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మాల ధారణ

♦ అయ్యప్ప స్వామి మాలధారణ ద్వారా శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధించడానికి ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ

♦ గడ్డం రమేష్ గురుస్వామి



రామకృష్ణాపూర్ /నవంబర్ 05(వుదయం ప్రతినిధి) స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని కోదండ రామాలయం లోగల శ్రీ శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి సన్నిధి లో బుధవారం రోజున మాలధారణ కార్యక్రమం వేద పండితులు అంబా ప్రసాద్, రామకృష్ణ ఆధ్వర్యంలో గడ్డం రమేష్ గురుస్వామి కరముల మీదుగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రమేష్ గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్పస్వామి మాలాధారణ భక్తి మనసుకు పవిత్రతను, ఆత్మ శాంతిని ప్రసాదిస్తుందని, ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తే శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధిస్తుందని ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ అని విశేష శక్తులు ఉంటాయని, నియమ,నిష్టలతో దీక్షను ఆచరించడం ద్వారా జీవితంలో నియంత్రణ, క్రమశిక్షణ అలవడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ సభ్యులు పిల్లి మణి, కొమురయ్య అయ్యప్ప స్వామి గురుస్వాములు నల్లగొండ నర్సింగ్ గౌడ్,లంక రామస్వామి, కటుకూరి శ్రీనివాస్, వెంకటేష్, నటరాజ్, సాగర్, జయంత్,సురేందర్, నరేష్, శివ సాయి, రవీందర

## హుస్నాబాద్‌లో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా దీపోత్సవం - భక్తుల రద్దీతో దేవాలయ ప్రాంగణం కిటకిట

హుస్నాబాద్నవంబర్ 5(వుదయం ప్రతినిధి):హుస్నాబాద్ :కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ పట్టణం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. పట్టణంలోని వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడగా, ఉదయం నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ టౌన్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ముఖ మండపంలో మహాగణపతి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం, ఆశీర్వచనం, దీపోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, అర్చకులు



తాటికొండ పరమేశ్వర్ శర్మ, కొత్తకొండ టి. వినయ్ శర్మ, రవి శర్మ, శ్రవణ్ శర్మ, శశాంక్ శర్మ వేదమంత్రోచ్చరణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్%-%అరుణ దంపతులు అన్నదానం నిర్వహించగా, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య %-% పుష్ప, రేణుక ఎల్లమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న , మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, చిత్తారి రవీందర్పద్మ, పచ్చిమట్ల రవీందర్ గౌడ్సుమలత,పున్న సది పూదరి చంద్రమౌళి, వల్లపు రాజు, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, పెరుమాండ్ల నర్స గౌడ్,దేవాలయ సిబ్బంది నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీ కురు రమేష్, వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలను ఆపేయండి దోషులను శిక్షించండి: నున్ననాగేశ్వరరావు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి,



మధిర,నవంబర్ 5(వుదయం ప్రతినిధి):మధిర పట్టణంలో కామ్రేడ్ సామినేని రామారావు దారుణమైన హత్యకు నిరసనగా అసలు దోషులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. 74 సంవత్సరాల వయసు గల సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావును స్థానిక పార్టీ నాయకులే పథకం ప్రకారం హత్య చేయించినట్లు మృతుని భార్య పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని స్వరాజ్యం తమ ఫిర్యాదును నందు పేర్కొనగా కనీసం వారిని స్టేషన్కు పిలిపించి విచారించి వారి ఫోన్ ఇతర వివరాలు సేకరించలేదు. పైగా కుటుంబ సభ్యులను ఫోనులు ఆధార్ కార్డులు పాన్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు విచారణ పేరుతో సేకరిస్తున్నారు. ఈ హత్యను కుటుంబ కలహాల లేదా వ్యక్తిగత ఘర్షణలు చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రామారావు హత్య జరిగి ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ కుటుంబ సభ్యుల విచారణతో పోలీసులు కాలం వెళ్ళదీస్తున్నారు. తప్ప రామారావు హత్యకు రాజకీయ కారణాలు తప్ప మరి ఏమీ లేదని పాతరలపాడు గ్రామం ప్రజలంతా ముక్తకంఠంతో చెప్తున్నా బట్టి విక్రమార్క ఆదేశాలు తప్ప వాస్తవాల వైపు పోలీసు కన్నెత్తి చూడకపోవడం వలన అసలైన నేరుస్తున్న పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ కార్యకర్తలను (అలవాల శ్రీనివాసరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు సామినేని రామారావు) హత్య చేయడం. కేసులను పక్కదారి పట్టించడం తమకు నాయకుల అండదండలు ఉన్నాయని విర్రవీగడం సహజంగా మారిపోయాయి దీనిని ఇలానే కొనసాగించడం హత్య రాజకీయాలను ప్రోత్సహించటం తప్ప మరి ఏమి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు దివ్వెల వీరయ్య బోనకల్ పార్టీ మండల కార్యదర్శి కీలార్ సురేష్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర మహిళా సంఘం డివిజన్ నాయకులు సునీత ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం...... రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కే అనిల్ కుమార్



కోదాడ నవంబర్ 5(వుదయం ప్రతినిధి)కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో పశువుల సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశోధకులు డాక్టర్ కే అనిల్ కుమార్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాలికుంటు వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి ఏడవ విడత టీకా కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలో సమర్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలో 4000 పశువులు ఉండగా ఇప్పటికే 3300 పశువులకు టీకాలు వేసామన్నారు. ప్రాంతీయ బసవైద్యశాలలో నిర్వహిస్తున్న పశువు ఔషధ బ్యాంకు ను పరిశీలించి పశువుల ప్రాణాల కోసం పరితపిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అనంతగిరి మండల పశువైద్యాధికారులు డాక్టర్ కొండేటి వీరారెడ్డి డాక్టర్ సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు చంద్రకళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయాలు.

**– మండల వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.**





ఖానాపురం, నవంబర్ 5 (పుదయం ప్రతినిధి): మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రంలోని శివాలయంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుపద్మ దంపతులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని, బుధరావుపేట గ్రామంలోని శ్రీ బూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలోని, కొత్తూరు గ్రామంలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలోని, రంగాపురం గ్రామంలోని కోదండ రామాలయంలోని, అశోక్ నగర్ గ్రామంలోని రామాలయంలోని ఆయా గ్రామాలలోని ఆయా ఆలయాల వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగించి శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలను ఆయా ఆలయాల అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అర్చక స్వాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల బాధ్యులు అర్చక స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్లఖాన్ దొడ్డిలో 25 గొర్రెలు మృతి



గద్వాల నవంబర్ 05 (పుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల పరిధిలోని గోర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన కురువ తిప్పన్న, కురువ వెంకటన్న, కురువ ఈరన్నలకు చెందిన దాదాపు 25 గొర్రెలు మేత మేస్తూ అకస్మాత్తుగా బుధవారం 25 గొర్లు మరణించాయి. ఈ సంఘటన ఇప్పుడు పెను సంచలనంగా మారింది. మృతి చెందిన గొర్రెలను పశుసంవర్ధక అధికారి డాక్టర్ నవీన్ చంద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. గతంలో కలుషిత ఆహారం తినడం వల్ల గొర్రెలు మృతి చెందిన సంఘటన నమోదు అయ్యాయి ప్రభుత్వం స్పందించి గొర్రెల కాపరులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు

# దట్టమైన అడవి ప్రాంతంలో ఆదివాసులకు వైద్య శిబిరం..





వాజేడు నవంబర్ 05 (పుదయం ప్రతినిది): ములుగు జిల్లా వైద్యాధికారి ,మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు పి హెచ్ సీ వాజీడు పరిధిలో గల పెనుగొలు గుట్ట కు సుమారు 16 కి మీ కాలి నడకనవాజేడు హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు పెనుగొలు వాసుల ల తో కలసి మంగళ వారం వెళ్లడం జరిగింది బుధవారం న తిరిగి రావడం జరిగింది . మొత్తం గ్రామంలో 10 ఇళ్లకు కి దోమల నియంత్రన లో భాగంగా ఇంటి లోపల దోమల పిచికారిచేయుడం జరిగింది. మొత్తం35 మంది జనాభాకుగాను 25 మందికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో 02 పాజిటివ్, మందులు ఇచ్చి తీసుకోవసల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది,సీసనల్ డీజీసెస్ గురించి అవగాహనా కల్పించడం జరిగిందాని చిన్న వెంకటేశ్వర్లు హెల్త్ అసిస్టెంట్ తెలిపారు.

# అలంపురం ఐదవ శక్తిపీఠంలో కార్తీక పౌర్ణమి సందడి

**– సౌకర్యాలు సరైన నిర్వహణ లేక అధికారులపై భక్తుల ఆగ్రహం**

**– ఆలయ ఈఓ జాడ ఏదీ..?**



అలంపూర్ నవంబర్ 05 (పుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐదవ శక్తిపీఠమైన అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలు బుధవారం రోజు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమి కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తజనం భారీగా తరలివచ్చి దర్శనాలు, అభిషేకాల కోసం బారులు తీరారు. ఐతే భక్తుల రద్దీ మధ్య ఆలయ నిర్వాహణపై గట్టి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టికెట్లు కొనుగోలు చేసి క్యూలో కూర్చున్న భక్తులను పక్కన బెట్టి, వీఐపీ పేరుతో ఆలయ సిబ్బంది కొంత మంది వ్యక్తులను దొడ్డిదారిన లోపలికి తీసుకెళ్లి అభిషేకాలు చేయిస్తున్నారంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే వీఐపీ అభిషేకాలు అనుమతిస్తామని ఈవో దీప్తి రెడ్డి ప్రకటించినరు ఇప్పుడు ఆనిబంధన అమలు కాలేదని భక్తుల వాదన ఆలయ సిబ్బంది ఒకరికి ఒకరు ఫోన్ చేసి, ఎవరికైనా వీఐపీ ట్యాగ్ ఇచ్చి లోపలికి వంపి న్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి అత్యంత రద్దీ గల కార్తీక పౌర్ణమి రోజయినా కూడా ఆలయ ఈవో దీప్తి రెడ్డి అక్కడ కనిపించకపోవడం భక్తుల్లో అసంతృప్తి, స్థానికుల్లో విమర్శలకు కారణమైంది. భక్తుల సౌకర్యాలపై అజాగ్రత్తగా వ్యవహరిస్తూ దేవస్థానం ఆదాయం టెండర్లపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారంటూ కొంతమంది భక్తులు మండిపడుతున్నారు ఈవోను ఫోన్ ద్వారా సంప్రదించాలనుకున్నా కూడా స్పందన రాలేదని భక్తులు వాపోతున్నారు. ఆలయాల వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది భక్తుల కష్టాలు, క్యూలైన్‌లోని ఇబ్బందులు చూసేందుకు ఒక అధికారిని కూడా ఇక్కడ చూడలేకపోతున్నాం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్న రికార్డు అసిస్టెంట్లు ఔట్సోర్సు సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు మొత్తం దేవస్థానాన్ని నడిపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

# నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడా పోటీలు



లక్షెట్టిపేట, నవంబర్ 05 (పుదయం ప్రతినిధి): పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో గురువారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించే 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి ప్రిన్సిపాల్ కె. రమా కల్యాణి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాళేశ్వరం జోన్ కు సంబంధించిన 15 గురుకుల పాఠశాలల నుంచి 1275 మంది విద్యార్థి నులు పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. అండర్ 14, 17, 19 మూడు విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఖోఖోతోపాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. ఇం డోర్ గేమ్స్‌లో క్యారం, చెస్ ఉ ంటాయన్నారు. క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, పీడీలు మల్లిక, రాధిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రికి ఘన నివాళులు

**– రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి నవంబర్ 5 (పుదయం ప్రతినిధి): మాజీ మంత్రివర్యులు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేటఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు మంగళవారం హైదరాబాదులోని వాసంలో సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం.

**– అధ్యక్షురాలిగా బందెల లలితకుమారి, కార్యదర్శి గా షేక్ చాంద్ బీలు ఎన్నిక.**



మధిర,నవంబర్ 5,(పుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గం స్థాయి ఐదు మండలాల ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం అయినాయి. ఎన్నికల అధికారి అవదాని శ్రీనివాస్ తెలియజేసారు. ఈ ఎన్నికల పాలకవర్గము బందెల లలితకుమారి (చింతకాని మండలం, లింగం వీరమ్మ, షేక్ చాంద్ బీ (బోనకల్ మండలం), గూడ ఎల్లారేశ్వరి, కంటెపూడి అన్నపూర్ణ, కనపర్తి శారదా,శీలం రేణుక, అంగోత్ వెంకట రమణ, ఎలగలా సీతా మహాలక్ష్మి (09) ని బోర్డు అఫ్ డైరెక్టర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేడు మధిర ఐ ఎమ్ డి ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలిగా బందెల లలిత కుమారిని, కార్యదర్శిగా షేక్ చాంద్ బీ ని డైరెక్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు నియోజక వర్గం లోని స్వయం సహాయక సంఘ ఇందిరా మహిళా డైరీ సభ్యుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు పాడి గేదెలను లక్షా అరవై వేల రూ ల సబ్సిడీతో,బ్యాంకు లోన్ ద్వారా నలుబది వేల రూ ల లోన్ తో నాణ్యమైన పాడిగేదెలను కొనుగోలు చేపించి అందరి కుటుంబాలలో జీవనోపాధులు పెంచి మహిళల్ని లక్షాది కారుల్ని చేయాలనే డిప్యూటీ సి ఎమ్ భట్టి విక్రమార్క కలల ప్రాజెక్ట్ని జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,డి ఆర్ డి ఓమొగు అధికారుల సహకారంతో ముందుకు తీసుకెళతామని,ఐ కే పి, పశు సంవర్ధక శాఖ మొ గు వారందరిని సమన్వయంతో కలుపుకొని పారదర్శకంగా పనులు చేస్తామని, పాల శీతలీకరణ కేంద్రాలలో (బీ ఎమ్ సి యు) మరియు పొడర్ ప్లాట్స్ ల ద్వారా స్థానిక యువతకు ఉపాధివకాశాలు లభించేలా కృషి చేస్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎమ్ డి పర్షన్ ఇంచార్జి బీ కొండల్ రావు,ఐకేపీ ఐ ఎమ్ డి ఏ పి ఎమ్ జె లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ మెంబర్లు ఎన్నిక



అలంపూం,నవంబర్ 05 (పుదయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో బీచుపల్లి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆలయ కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది బుధవారం రోజు తిమ్మాపురం నారాయణ నాయుడు, దువాస్ పల్లి నాగ బలిమి ,పి విజయ మోహన్ రెడ్డిలను శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ కోసం మేము మావంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ విపక్ష చూపకుండా బందు బలగాలకు అతీతంగా మా వంతు మేము ఆలయానికి సేవ చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు రామిరెడ్డి , సీతారాం రెడ్డి, రాంగోపాల్ రెడ్డి సీతారాం రెడ్డి ఆలయ మేనేజర్ సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు...

# భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలు



నారాయణపేట,నవంబర్ 05(పుదయం ప్రతినిధి): భారత గడ్డ పైన సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో బుధవారం జిల్లా విస్తృ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ సభ్యులు పి వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ,సిపిఐ భారత గడ్డపై పుట్టి వంద సంవత్సరాలు అవుతున్నది 1925 డిసెంబర్ 26 కాన్పూర్ లో పురుడు పోసుకున్నది అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపైన వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన పార్టీ అన్నారు. భారతదేశంలోని స్వాతంత్ర కావాలని గర్జించిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి టీ నరసింహ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంతోష్,ఎస్. వెంకటేష్, డి .చెన్నయ్య, వెంకటయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్



ధర్మపురి నవంబర్ 05(పుదయం విలేకరి): ధర్మపురి అంబులెన్సు ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంబులెన్సు లో వైద్య పరికరాల నిర్వహణ,రిజిస్టర్లను పరిశీలిం చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది పని చేయాలని వారికి దిశ,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 108 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం



నారాయణపేట,టౌన్ నవంబర్ 05(పుదయం ప్రతినిధి): నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా క్యాన్సర్ వంటి అతి భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు. నిజ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించాలని సంకల్పంతో పతంజలి యోగ సమితి సభ్యులు వివిధ రకాలైన శుభకార్యాలకు వెళ్ళినప్పుడు సొంతంగా స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి తీసుకొచ్చి భోజనం చేస్తూ చాలామందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్లాస్టిక్ నివారణ తగ్గిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు. డాక్టర్ క్యాతన్ రఘునాథ్ ఇంట్లో శుభకార్యానికి పతాంజలి యోగ సమితి సభ్యులు తమ ఇంటి నుండి స్టీల్ ప్లేట్లను తీసుకువచ్చి భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ స్టీల్ ప్లేట్లలో భోజనం చేసే విధంగా ప్రయత్నం చేసి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో పతాంజలి సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భరత విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక.



మధిర,నవంబర్ 5,(పుదయం ప్రతినిధి): కొత్తగూడెంలో జరిగిన అండర్ 17 బాలికల కబడ్డీ సెలెక్షన్స్ లో భరత్ స్కూల్ విద్యార్థిని బాజినీడు చంద్రిక రాష్ట్రస్థాయి ఎంపికలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలకు ఎంపిక అయినది. ఏడూళ్ల భయ్యారం మణుగూరు లో జరగబోయే శిక్షణ శిబిరానికి వెళ్ళినది. ఈ సందర్భంగా విద్యార్థినిని భరత్ విద్యా సంస్థల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ శ్రీమతి విద్యాలత, వెంకటరెడ్డిలు, హెడ్మాస్టర్స్ జింకల కోటేశ్వరరావు టి. ఉమాదేవి,ఇన్చార్జెస్ కటికల రవీందర్ రెడ్డి,బెల్లంకొండ స్రవంతి,నీలిమ తల్లిదండ్రులు తదితరులు అభినందించి ఆ విద్యార్థినికి చక్కటి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా గద్వాల జిల్లాలో దేవాలయాలు కిటకిట



గద్వాల నవంబర్ 05 (పుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని కార్తీక మాసం అందులో పౌర్ణమి కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు మండలాలలో పలు గ్రామాలలోని దేవాలయాలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే దీపాలను వెలిగిస్తూ మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆయా గ్రామాలలో మండలాలలో శ్రీ సత్యనారాయణ వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# మేళ్లచెరువు శివాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణము



మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)బీ సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి వేడుక సందర్భముగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో దేవాలయమునకు విచ్చేయడం జరిగినది. స్వామివారికి ఉదయాన్నే మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఉదయము పూట భక్తులందరికీ హొటల్ నారాయణ కుమారుడు నరసింహారావు,వారి కుటుంబం ప్రసాదాన్ని అందించడం జరిగింది.కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నాగెల్ల.శంబిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి శంబిరెడ్డి రేవియేషన్ కమిటీ సభ్యులు,పూజారులు కొంకపాక.శివ విష్ణువర్ధన్ శర్మ,శివధనంజయశర్మ, దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు.



మధిర,నవంబర్ 5(వుదయం ప్రతినిధి)మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి ఎంపికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. డిస్టిక్ లెవెల్ కబడ్డీ మధిర జోన్ లో మొదటి స్థానం సాధించి,ఖమ్మం,భద్రాద్రి ఉమ్మడి జిల్లా సెలక్షన్లలో పాల్గొని ఉమ్మడి జిల్లా టీంలో స్థానం సంపాదించిన బి.ఉదయశ్రీ మరియు ఎం.మౌనికలు నవంబర్ 8,9,10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఏడూళ్ళ బయ్యారంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.అంజన్ బాబు గారు, సిహెచ్.చందు , విద్యార్థులకు అభినందనలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు,పీ.డీ, ప్రవీణ్ కుమార్,పి.ఈ.టీ,కరిష్మా తదితరులు విద్యార్థులను అభినందిస్తూ,రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రాజగోపుర నిర్మాణ శంకుస్థాపన

- సుప్రసిద్ధ క్షేత్రమైన రాముని బండగా కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి మహోత్సవ కార్యక్రమం
- ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున మూడు నాలుగు రోజులు ఉత్సవాల వేదికగా రాముని బండా



జగదేవపూర్, 05 నవంబర్ (వుదయం ప్రతినిధి)అనాదికాలం నుండి వస్తున్న సనాతన ధర్మంగా సుప్రసిద్ధ క్షేత్రమైన రాముని బండగా కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తరతరాలుగా దర్శన మిస్తున్న....స్వామి వారిని భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా ప్రజలందరూ దర్శనం చేసుకుంటూనే ఉంటారు.. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున మూడు నాలుగు రోజులు ఉత్సవాల వేదికగా రాముని బండాలో మహోత్సవమైన జాతర పండగ విలసిల్లుతూనే ఉంటుంది... దైవ కార్య సహాయ సహకారాలను ప్రతి ఒక్కరు అందించాలని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ పేర్కొంటూ.... సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో రాముని బండ జాతర సందర్భంగా దేవాలయ కమిటీ ఆచార్యులు జగన్నివాస చారి ఆధ్వర్యంలో ఉదయం గం4 :15 నిమిషాల నుండి గం 5: 40 నిమిషాల వరకు ఆలయ రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరము స్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర నామాలు కార్తిక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ కోటి జన్మల పుణ్య ఫలితమే రాముని బండ ప్రత్యేక పుణ్యక్షేత్రం భక్తులందరూ ఈ ఉత్సవ నిర్మాణంలో అందరూ పాల్గొని సహకరించాలని ఆస్వామివారి ఆశీస్సులు పొంది మీ జన్మను సాక్షాత్కార్యము చేసుకోవాలని, ఎల్లప్పుడూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ ,పెద్దలు ఆలయ కర్తలు రవీందర్ రెడ్డి, ప్రొద్దుటూరు శ్రీనివాస్, చారీ, పిఎసిఎస్ చైర్మెన్ ఆలేటి ఇంద్రసేన రెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్, రావు,హన్మంత రెడ్డి, ముదిరాజు సంఘం అధ్యక్షులు కొండయ్య, ప్రశాంత్, లక్ష్మన్ రాజు, ఆలయ నిర్మాణ దాతలు గ్రామస్తులు, యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు.


- దరిదాపు 100 జంటలు.
- విగ్రహ దాత శ్రీరామ్ పుష్పలత ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు.



నర్సంపేట నవంబర్ 5 వుదయం ప్రతినిధి.నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిమిని పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 100 జంటలు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతములను నిర్వహించినారు. అనంతరం వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సత్యనారాయణ స్వామి విగ్రహాన్ని శ్రీరామ పుష్పలత ఈశ్వరయ్య వారి కుటుంబ సభ్యులు బహుకరించినారు.

# నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

వరంగల్, నవంబర్ 05 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు.వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునిల్ థియేటర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.




నేడు ఆర్ ఎస్ బ్రదర్స్ షాపింగ్ ప్రారంభోత్సవం

# కోదాడలో ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ప్రారంభం...

- _యువత ఆధునిక వ్యాపార సంస్థలను ఎంచుకోవడం అభినందనీయం...
- టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) ప్రజలు సోలార్ విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు,అల్తాఫ్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయానగర్ చిన్న మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. సోలార్ అపెక్స్ తో సౌర విద్యుత్తును సులభతరం చేస్తుందన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. యువత ఆధునిక వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ నిర్వాహకులు షేక్ మోసిన్, ఎపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ షోహబ్ అలీ, కో ఫౌండర్ మహమ్మద్ నాజీమ్ షరీఫ్, సేల్స్ హెడ్ షకీబ్ ,ఇర్ఫాన్, నాయకులు మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్, కందుల కోటేశ్వరరావు, షేక్ షఫీ, షాబుద్దీన్, గంధం యాదగిరి, భాజాన్,జహీర్, మహమూద్, అంబటి కర్ర శ్రీనివాసరావు కంపెనీ ప్రతినిధులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.....కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):రైతులు పండించిన పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం ఖచ్చితంగా ఇవ్వాలని రైతులకు పంట నష్టపరిహారం అందించాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఇటీవల తుఫాన్ కారణంగా నేలమట్టమైన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలన అనంతరం మాట్లాడుతూ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కచ్చితంగా ఇవ్వాల్సిందే అని రైతులకు అత్యంత త్వరలోనే రైతు భరోసాని ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఐకెపి కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిన రైతులు నష్టపోకుండా తేమశాతం చూడకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ , మిక్కిలినేని నతీష్ బాబు, ఏలూరు వెంకటేశ్వరరావు, వల్స మల్సూర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిర్యాల.



మధిర,నవంబర్5(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిరియాల వెంకట రమణ గుప్తాను నియమిస్తున్నట్లుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మిరియాల వెంకటరమణ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా వాసవి క్లబ్ బాధ్యులుగా,ఆర్యవైశ్య సంఘాలలో నాయకులుగా,మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సలహాతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత ఆదేశాలతో నియమించినట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.ఈ సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసి చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్,వంగవేటి రాజశేఖర్,కాజా చక్రధర్ రావు,చెడే రామకోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,నంబూరు మురళీకృష్ణ,కోనా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, నందిగామ పురుషోత్తం, కొల్లా శ్రీనివాసరావు, సముద్రాల పురుషోత్తం తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో పారదర్శకమైన తనిఖీలు నిర్వహించాలి...

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖను కాపాడాలి...



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఆకుల రంజిత్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పౌరసరఫరాల శాఖ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 వేల కోట్లు అప్పులు ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు పలుమార్లు పత్రిక ముఖంగా ప్రకటించారు రైస్ మిల్లుల్లో ధాన్యం నిలువలలో అవకతవకల గురించి సమగ్ర విచారణ పారదర్శకమైన వడ్ల నిలువల తనిఖీలు నిర్వహించాలి రైసు మిల్లుల మాఫియా వ్యాపారం గురించి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలి 2022 - 2023 ఎండాకాలం రవి సీజన్ యొక్క బకాయిలు రాబట్టుటలో పౌరసరఫరాల యంత్రాంగం చాలా ఘోరంగా విఫలమైంది దీనితో ఈ సీజన్ కు గాను రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4500 కోట్ల నుండి 5వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి ఇట్టి బకాయిలు వసూలు చేయడంలో విఫలం అవ్వడానికి కారణమైన అధికారులకు నాయకులకు ఎన్ని ముడుపులు ముట్టాయి 2022 - 2023 ఎండాకాలం 2024 - 2025 వానాకాలం 2024 - 2025 ఎండాకాలం మూడు సీజన్ ల బియ్యం బకాయి ముట్టిన రైస్ మిల్లులకు 2025 - 2026 వానాకాలం వడ్లను అలాట్మెంట్ చేయడంలో గల ఆంతర్యం ఏమిటి బ్యాంకు గ్యారంటీలు రైస్ మిల్లుల టన్నేజ్ ప్రకారం ఇవ్వకుండా వడ్ల అలాట్మెంట్ చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలను పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలన్నారు రెండు పంటలలో రైతులకు బకాయిలు ఉన్న 500 రూపాయల బోనస్ వరి ధాన్యం డబ్బులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఇట్టి సమావేశంలో ఆకుల రంజిత్ తో పాటు కళాల సాయిచంద్ పుల్లగడ్డ కొండల్ రెడ్డి భీమనాతి శ్రీధర్ సదుల సుదర్శన్ కటుకం రాజేశం బోయ నర్సారెడ్డి బోదాసు మహేష్ శేఖర్ తదితర రైతులు పాల్గొన్నారు

## ప్రకృతి బీభత్సంతో ప్రజల్లో భయం అటవీ ప్రాంతంలో నేలకొరిగిన చెట్లు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):ప్రకృతి బీభత్సంతో ప్రజల్లో భయం నెలకొంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లింకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రకృతి బీభత్సం సంభవించడం సంచలనంగా మారింది. మంగళవారం సాయంకాల సమయంలో ప్రకృతి విలయం ఏర్పడిందని దీంతో కొంతమంది రైతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని స్థానికులు చెబుతున్నారు.అటవీ ప్రాంతానికి దగ్గరలో వ్యవసాయ అవసరాల కోసం వెళ్లిన రైతుల వ్యవసాయ పనిముట్లు ప్రకృతి విలయంలో కొట్టుకుపోయాయని పలువురు రైతులు గాయపడ్డారని స్థానికులు తెలిపారు.దీంతో పంటలు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో సంభవించిన ప్రకృతి విపత్తుతో వందల చెట్లు నేలకొరిగాయని ప్రస్తుతం బాలిమెల మండలం లింకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రకృతి విలయతాండవం చేయడం గమనార్హం. వాతావరణ మార్పుల వల్ల ఇలాంటి విపత్తులు సంభవిస్తాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ ప్రాంత ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వీళ్లదీసారని తెలిపారు

# కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు అన్నదానం



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) కార్తీక పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్రి సీతారాముల జ్ఞాపకార్థం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షా స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్నదానాలు పుణ్య కార్యాలని సీతారాములు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం అయ్యప్ప దీక్ష స్వాములకు కుటుంబ సభ్యులు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిర్యాల.



మధిర,నవంబర్5(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిరియాల వెంకట రమణ గుప్తాను నియమిస్తున్నట్లుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మిరియాల వెంకటరమణ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా వాసవి క్లబ్ బాధ్యులుగా,ఆర్యవైశ్య సంఘాలలో నాయకులుగా,మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సలహాతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత ఆదేశాలతో నియమించినట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.ఈ సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసి చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్,వంగవేటి రాజశేఖర్,కాజా చక్రధర్ రావు,చెడే రామకోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,నంబూరు మురళీకృష్ణ, కోనా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, నందిగామ పురుషోత్తం, కొల్లా శ్రీనివాసరావు, సముద్రాల పురుషోత్తం తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణేష్ ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు.



కోదాడ నవంబర్ 5(వుదయం ప్రతినిధి)కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు లో లక్ష్మీ గణేష్ ఫెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి లక్ష్మయ్య , నల్లూరి రవి , బాలేబోయిన సతీష్,, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ వరప్రసాదరెడ్డి, పగిళ్ల రోషయ్య ,, నాగులు, కొండా సైదులు, బాలేబోయిన అర్జున్ , నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన గజ్వేల్ నియోజకవర్గ నాయకులు..



గజ్వేల్, 05 నవంబర్ ( వుదయం ప్రతినిధి)సిద్దిపేట శాసనసభ్యులు (రాష్ట్ర మాజీ) మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం హైదరాబాద్,కోకాపేటలో వారి నివాసంలో కలిషిన తెలంగాణ దళిత బహుజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు దేవి రవేందర్,దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి దళిత రత్న గడ్డం వెంకటేష్,మెదక్ జిల్లా దళిత సంఘాల ఐక్య కన్వీనర్ ఎర్ర హృదయాంజన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మార్కుక్ యాదగిరి,జర్నలిస్ట్ బి.నరేష్. తదితరులు పరామర్శించి దివంగత సత్యనారాయణ రావు ఆత్మకి శాంతి చేకూరాలని తెలిపారు

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు

లక్షెట్టిపేట, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా గూడెంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడెం సత్యనారాయణ స్వామి జాతరలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాగృతి నాయకులు వెంకట్ భక్తుల సౌకర్యార్థం ఉచిత అంబులెన్స్ సౌకర్యం తో పాటు వాలంటరీ లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా పైగా గూడెంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సౌకర్యము వాలంటరీ మెడికల్ క్యాంప్ ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చిట్యాల నరేష్ , స్వరూప్ , శ్రీకాంత్ , బబ్లు, ,బాకీ నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## ఎస్‌బిఐ వ్యాపారం రూ.100 లక్షల కోట్లు




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్లకు చేరి.. నూతన మైలురాయిని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.20,160 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. యెస్ బ్యాంక్‌లో వాటాల విక్రయం, నిరర్థక ఆస్తులు తగ్గడం ఎస్బీఐ మెరుగైన ఆర్థిక ఫలితాలకు ప్రధాన కారణం. ఇటీవల యెస్ బ్యాంక్‌లోని తన 13.18 శాతం వాటాను విక్రయించడం ద్వారా రూ.4,593 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇది నికర లాభాల పెరుగుదలకు ప్రధాన మద్దతును అందించింది. కాగా.. 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.18,331 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2లో 10 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇదే సమయంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 3.3 శాతం పెరిగి రూ.42,984 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే క్యూ2లో రూ.41,620 కోట్ల ఎన్ఐఐని ఆర్జించింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 40 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 1.73 శాతానికి తగ్గాయి. నికర ఎన్పీఏలు 0.42 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ2 త్రైమాసికంలో 64 శాతం సేవింగ్ బ్యాంక్ ఖాతాలు కూడా యోనో ద్వారా తెరువబడ్డాయనిఎస్బీఐ వెల్లడించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్బీఐ రుణాల జారీ 12.7 శాతం పెరిగి రూ.55.9 లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయానికి రూ.44.2 లక్షల కోట్ల రుణ పుస్తకం నమోదయ్యింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎస్బీఐ రుణాలు, డిపాజిట్లు తదితర మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్లకు చేరింది. మంగళవారం భారత స్టాక్ మార్కెట్లు ప్రతికూలతను ఎదుర్కొన్నప్పటికీ.. బీఎస్ఈలో ఎస్బీఐ షేర్ 0.72 శాతం పెరిగి రూ.957.05 వద్ద ముగిసింది.

## స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేవారికి బిగ్ అలర్ట్..!

ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్లిష్ పథంలో ఉన్నాయి. అయితే, గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ రాబోయే 12-24 నెలల్లో 10-20 శాతం దిద్దుబాటును అంచనా వేస్తున్నాయి. దీనిని దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్‌లో సాధారణ క్షీణతగా చూడాలని సూచించాయి. గత కొన్ని నెలలుగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్లిష్ పథంలో ఉన్నాయి. ఇూ× కంపెనీల పెరుగుదల, రేటు కోతల అంచనాలు, బలమైన కార్పొరేట్ ఆదాయాలు మార్కెట్‌ను కొత్త ఎత్తులకు పంపించాయి. అమెరికా, జపాన్, కొరియా, చైనాలలో సూచీలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. రెండు బ్యాంకులు (గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ) రాబోయే సంవత్సరాల్లో ఆసియా, ముఖ్యంగా భారతదేశం, చైనా, జపాన్, హాంకాంగ్ ప్రపంచ వృద్ధికి కేంద్రంగా మారుతాయని విశ్వసిస్తున్నాయి. భారతదేశంలో మౌలిక సదుపాయాల సౌకర్యాలు, తయారీ వేగం, అలాగే జపాన్‌లో కార్పొరేట్ సంస్కరణలు రెండూ దీర్ఘకాలంలో మార్కెట్‌కు శుభవార్త. స్టాక్ మార్కెట్‌లో ర్యాలీ తర్వాత స్వల్ప క్షీణత సాధారణమేనని గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ చెబుతున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సీఈఓ డేవిడ్ సోలమన్ ప్రకారం రాబోయే 12 నుండి 24 నెలల్లో మార్కెట్ 10 నుండి 20 శాతం వరకు పడిపోవచ్చు. అయితే ఈ క్షీణత దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్‌లో భాగంగా ఉంటుంది. చిన్న చిన్న షాక్‌లకు భయపడే బదులు పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడం కొనసాగించి, వారి పోర్ట్‌ఫోలియోలను తిరిగి సమతుల్యం చేసుకోవాలని ఆయన అన్నారు. సరళంగా చెప్పాలంటే మీ పెట్టుబడులను సమీక్షించండి, ఈ క్షీణతతో తొందరపడకండి. మోర్గాన్ స్టాన్లీ జజూూ టెడ్ పిక్ ప్రకారం మార్కెట్‌లో 10-15 శాతం క్షీణత చెడ్డ విషయం కాదు. కొన్నిసార్లు మార్కెట్ స్లో అవుతుంది, మళ్లీ పుంజుకుంటుంది. ×వీఫీ, ఖూ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్, బ్రిటిష్ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ ఆండ్రూ బెయిలీ కూడా మార్కెట్ విలువలు చాలా ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. కాబట్టి మార్కెట్ క్షీణించినట్లయితే దానిని క్రాష్ కాకుండా దిద్దుబాటుగా పరిగణించండి. బలమైన పోర్ట్‌ఫోలియోలు ఉన్నవారు ఈ సమయంలో భయపడాల్సిన అవసరం లేదని సోలమన్, పిక్ ఇద్దరూ అంటున్నారు.



## అద్భుతమైన ఫీచర్లతో మార్కెట్‌లోకి హెూండా యాక్టివా

హెూండా పేరు అంటే నమ్మకానికి సంకేతం. భారత దేశంలో స్కూటర్ మార్కెట్‌ను శాసించిన హెూండా యాక్టివా ఇప్పుడు సరికొత్త రూపంలో తిరిగి వచ్చింది. 2025 ఎడిషన్ అయిన యాక్టివా 8+ హెూండా సాంకేతిక నైపుణ్యం, వినూత్నత, ప్రీమియం పనితీరుకు ప్రతీకగా నిలుస్తోంది. పట్టణ జీవనశైలికి అనువుగా రూపొందించిన ఈ స్కూటర్, ట్రాఫిక్ పరిస్థితుల్లో కూడా సులభంగా నడపగలిగే విధంగా డిజైన్ చేయబడింది. 125సీసీ ఎన్‌హాన్స్డ్ స్మార్ట్ పవర్ ఇంజిన్ సాయంతో 65 కి.మీ/లీటర్ మైలేజ్‌ను ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. అంతేకాదు, ఈ లెజెండరీ మోడల్ ధర కూడా ఆశ్చర్యపరుస్తోంది. ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ.59,999 మాత్రమే. వాయిస్ అసిస్టెంట్, బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఫీచర్లతో హెూండా యాక్టివా 8+ భారతీయ రైడర్లకు ఆధునికత, పనితీరు, నమ్మకత్వం అనే మూడు అంశాలను ఒకే ప్యాకేజీగా అందిస్తోంది. డిజైన్ పరంగా కూడా యాక్టివా 8+ కొత్త తరహా ఆకర్షణను తెచ్చింది. హెూండా సిగ్నేచర్ స్టైలింగ్‌తో పాటు ఏరోడైనమిక్ బాడీ, క్రోమ్ ఫినిషింగ్, డ్యూయల్ టోన్ కలర్స్ దీనికి లగ్జరీ లుక్ ఇస్తున్నాయి. ముందుభాగంలో ూజుణ హెడ్‌ల్యాంప్ సెటప్, అల్లాయ్ వీల్స్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ ఈ స్కూటర్‌ను టెక్-ఫ్రెండ్లీగా మార్చాయి. ఈ కన్సోల్ ద్వారా రియల్ టైమ్ మైలేజ్, సర్వీస్ అలర్ట్స్, ట్రిప్ ఇన్ఫర్మేషన్ తెలుసుకోవచ్చు. విశాలమైన సీటింగ్, మెరుగైన సస్పెన్షన్, పెద్ద అండర్-సీట్ స్టోరేజ్ కుటుంబ ప్రయాణాలకూ, యువ రైడర్లకూ అనువుగా ఉన్నాయి. 125సీసీ ఇంజిన్ 8.2 బీహెచ్‌పీ శక్తిని, 10.4 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హెూండా ూజ+ మోటార్‌తో సైలెంట్ స్టార్ట్ సిస్టమ్ ఉన్నందున ఇంజిన్ శబ్దం లేకుండా ఆన్ అవుతుంది. ఇది పట్టణ ట్రాఫిక్ డ్రైవింగ్‌లో విశేష సౌలభ్యం కల్పిస్తుంది. మైలేజ్ పరంగా హెూండా ఎప్పుడూ ముందే ఉంటుంది, యాక్టివా 8+ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. స్మార్ట్ ఫ్యూయల్ ఇంజెక్షన్, ఎకో మోడ్ టెక్నాలజీ సాయంతో ఈ స్కూటర్ లీటరుకు 65 కి.మీ. వరకూ మైలేజ్ ఇస్తుంది. 5.5 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్ సామర్థ్యంతో ఒకసారి ఫిల్ చేసిన తర్వాత దాదాపు 390 కి.మీ. ప్రయాణం చేయవచ్చు. రూ.59,999 ప్రారంభ ధరతో, నెలకు రూ.1,299 ఇఎంఐ ఆప్షన్‌తో ఇది మధ్యతరగతి రైడర్లకు బడ్జెట్-ఫ్రెండ్లీ ఎంపికగా నిలుస్తోంది. తక్కువ మెయింటెనెన్స్ ఖర్చు, హెూండా సర్వీస్ నెట్‌వర్క్ విస్తృతి, అధిక రీసేల్ వాల్యూ కారణంగా యాక్టివా 8+ 2025 సాధారణ అప్‌గ్రేడ్ మాత్రమే కాకుండా, భారత కమ్యూటర్ స్కూటర్ విభాగంలో ఓ కొత్త యుగానికి నాంది పలుకుతోంది.




## అమెరికా నుంచి రికార్డ్ చమురు కొనుగోళ్లు

అమెరికా నుంచి చమురు దిగుమతులు నూతన రికార్డ్‌లను చేరాయి. ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ ఆంక్షలకు ప్రధాని నరేంద్ర మోడీ తలొగ్గి ఆ దేశం నుంచి భారీగా చమురు కొనుగోళ్లను పెంచారు. చౌకగా లభించే రష్యా చమురును తగ్గించడం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్ అమెరికా నుంచి భారత్‌కు గత ఐదేండ్లలో ఎప్పుడూ లేని స్థాయి గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. డేటా అనలిటిక్స్ సంస్థ కెప్లర్ నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో యూఎస్ నుంచి భారత్ రోజుకు సగటున 5,68,000 బ్యారెల్స్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. 2021 మార్చి తర్వాత ఈ స్థాయిలో దిగుమతులు జరగడం ఇదే మొదటిసారి. సెప్టెంబరులో దిగుమతులైన 2,07,000 బ్యారెల్స్‌తో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇది ట్రంప్ ఆంక్షలకు భారత్ తలొగ్గిందనడానికి నిదర్శనమని నిపుణులు భావిస్తున్నారు.భారతదేశం మొత్తం ముడి చమురు దిగుమతుల్లో యూఎస్ వాటా 12 శాతానికి పెరిగింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో ఇది 4.5 శాతంగా ఉంది. అమెరికా నుంచి దిగుమతులు పెరిగినప్పటికీ.. రష్యా ఇప్పటికీ భారతదేశానికి అతిపెద్ద ముడి చమురు సరఫరా దారుగా కొన సాగుతోంది. అక్టోబర్‌లో భారత్ దిగుమతుల్లో రష్యా వాటా 34 శాతంగా ఉండటం విశేషం. రష్యా నుంచి రోజుకు 16.2 లక్షల బ్యారెల్స చమురు దిగుమతి అయ్యింది. ఇరాక్, సౌదీ అరేబియా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ట్రంప్ ఆదేశాల మేరకు రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. అమెరికాకు సహకరిస్తామన్న ప్రధాని మోడీ హామీ మేరకు భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్టు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం.



## మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని, త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ అన్నారు. మంగళ వారం జరిగిన ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డీఎస్ఈ)లో డైమండ్ జూబ్లీ కార్యక్రమం లో మాట్లాడిన ఆమె.. భారత్ చాలా భిన్నమైన అంశాల ఆధారంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం మనం సాధి స్తున్న ఆర్థిక వృద్ధి అందరినీ కలుపుకుని సాగుతున్నది. అందుకే దేశంలో 2.5 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురాగలిగాము. ఇది మనందరి సహకారమని తెలిపారు. 2014లో పదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ స్థానం నుంచి ఐదవ, నాల్గవ స్థానానికి, త్వరలో 2027-28 నాటికి మూడవ స్థానానికి చేరేందుకు వేగంగా వృద్ధి సాధిస్తున్నది. ప్రస్తుతం ఐదవ స్థానంలో ఉన్న భారత్, రాబోయే కొన్నేళ్లలో 5 ట్రిలియన్ డాలర్లను దాటి జపాన్, జర్మనీలను అధిగమిస్తుంది. భారత్ స్వాతంత్ర్యం సాధించి 100వ సంవత్సరం చేరే 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగలదని అంచనా వేస్తున్నాం. పెరుగుతున్న విదేశీ పెట్టుబడులు, కృత్రిమ మేధ(ఏఐ) వంటి సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు తయారీ, డిజిటల్ సేవలు, మౌలిక సదుపాయాలలో పనితీరు ద్వారా ఈ వృద్ధి సాధ్యమవుతుందని నిర్మలా సీతారమన్ పేర్కొన్నారు.



## ప్రధాని మోదీతో భేటీ కానున్న టీమిండియా మహిళల జట్టు!



2025 ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు ఢిల్లీకి చేరుకుంది. టీమ్ ఇండియా ఆటగాళ్లందరూ మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. టీమ్ ఇండియా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానుంది. గత ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి టీమ్ ఇండియా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. 52 ఏళ్ల తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకోగలిగింది. ఫైనల్ మ్యాచ్ నవీ ముంబైలో జరిగింది. భారత జట్టు, కోచ్ అమోల్ మజుందార్ ఢిల్లీకి బయలుదేరడానికి ముంబై విమానాశ్రయం చేరుకున్నప్పుడు.. వారికి వీడ్కోలు పలికేందుకు భారీ సంఖ్యలో అభిమానులు విమానాశ్రయం వద్ద గుమిగూడారు. భారత మహిళల క్రికెట్ జట్టు బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కలిసి అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) చేయనున్నట్లు సమాచారం. గత సంవత్సరం 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత పురుషుల జట్టుకు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆతిథ్యం ఇచ్చారు. అప్పుడు ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సహా ఇతర భారత ఆటగాళ్లతో కలిసి నవ్వుతూ గడిపారు. లారా వోల్వార్ట్ కెప్టెన్సీలోని దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్ ఫైనల్ చేరుకుంది. సెమీఫైనల్‌లో నాలుగుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. మరోవైపు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమ్ ఇండియా సెమీఫైనల్‌లో ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన, గత విజేత అయిన ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇక ఫైనల్ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి 52 ఏళ్లలో మొదటిసారి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది.

## సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్.. త్వరలోనే టీమిండియా జట్టు ప్రకటన!

భారత దేశ పర్యటనకు రానున్న దక్షిణాఫ్రికా జట్టుతో ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత టీమ్ ఇండియా తలపడనుంది. నవంబర్ 14 నుండి భారత్-దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. నవంబర్ 4 వరకు ఈ సిరీస్‌కు జట్టును ఇంకా ప్రకటించలేదు. దీంతో బీసీసీఐ టెస్ట్ జట్టును ఎప్పుడు ప్రకటిస్తుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



వెస్టిండీస్‌తో ఆడిన టెస్ట్ జట్టులో ఎలాంటి మార్పులు ఉంటాయనేది కూడా పెద్ద ప్రశ్నగా మారింది. ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26లో అన్ని జట్లు తమ మూడో మ్యాచ్ ఆడుతున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ ఈ రోజు ముగిశాయి. నివేదికల ప్రకారం.. బీసీసీఐ సెలక్టర్లు ఈ మ్యాచ్‌ల ముగింపు కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి రాబోయే 72 గంటల్లో టెస్ట్ సిరీస్‌కు టీమ్ ఇండియాను ప్రకటించే అవకాశం ఉంది. ఇక వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. కాబట్టి వన్డే, టీ20 సిరీస్‌లకు జట్టును నవంబర్ మూడో వారంలో ప్రకటించవచ్చు. భారత జట్టు ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నారు. అక్కడ ఆయన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో చర్చించి జట్టుపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. టీమ్ ఇండియాలో రెండు మార్పులు ఉండవచ్చు. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్.. ఎన్. జగదీశన్ స్థానంలో తిరిగి జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ కూడా ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో జట్టులో స్థానం దక్కించుకోవచ్చు. షమీ నిలకడగా మంచి ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నాడు.

## సూర్యకుమార్, హారిస్ రౌఫ్‌కు షాకిచ్చిన ఐసీసీ!

ఏసీసీ ఆసియా కప్ 2025లో భారత్- పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లీగ్ దశలో విజయం సాధించిన తర్వాత దానిని సైన్యానికి అంకితం చేశారు. దీంతో ఆగ్రహించిన పీసీబీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డు) ఐసీసీకి ఫిర్యాదు చేసింది. దీనిపై బోర్డు చర్య తీసుకుంది. ఐసీసీ చర్యల కారణంగా జస్ప్రీత్ బుమ్రా కూడా ఇబ్బందుల్లో పడగా.. ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తృటిలో తప్పించుకున్నారు. ఆసియా కప్ 2025 లీగ్ దశలో విజయం సాధించిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ సెర్మనీలో పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైనవారిని గుర్తుచేసుకున్నారు. విజయాన్ని సైన్యానికి అంకితం చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం వచ్చింది. వారు దీనిపై ఐసీసీకి ఫిర్యాదు చేశారు. అక్కడ సూర్యకుమార్ యాదవ్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించారు. ఈ కారణంగానే ఐసీసీ ఆయనపై 30 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించింది. 2 డిమెరిట్ పాయింట్లు ఇచ్చింది. దీనితో పాటు మ్యాచ్ తర్వాత సైగ చేసిన అర్ష్‌దీప్ సింగ్‌ను దోషిగా గుర్తించలేదు. అందుకే అతనిపై ఎలాంటి చర్య తీసుకోలేదు. టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఫైనల్ మ్యాచ్‌లో ఫైటర్ జెట్ కూల్చివేసినట్లుగా సైగ చేశారు. ఈ కారణంగానే ఆయనకు కూడా ఒక డిమెరిట్ పాయింట్ ఇచ్చారు. అలాగే తుపాకీని సూచించిన సైగ చేసిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు కూడా 1 డిమెరిట్ పాయింట్ లభించింది. ఇక సూపర్ 4 మ్యాచ్ మరియు ఫైనల్‌లో పదేపదే ఫైటర్ జెట్ కూల్చివేసినట్లుగా సైగ చేసిన హారిస్ రౌఫ్‌కు రెండు మ్యాచ్‌లకు కలిపి 60 శాతం మ్యాచ్ ఫీజు కోత, 4 డిమెరిట్ పాయింట్లు లభించాయి. దీనితో పాటు ఐసీసీ అతనికి 2 మ్యాచ్‌ల నిషేధం కూడా విధించింది.




# ఆట


## వైరల్ అవుతున్న మిథాలీ రాజ్ పాత ఇంటర్వ్యూ

భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రక విజయం సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టుకు రూ.51 కోట్ల భారీ నజరానాతో అభినందనలు తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఐసీసీ నుంచి ప్రైజ్‌మనీ కింద మరో రూ.39.87 కోట్లు కూడా అందనున్నాయి. మహిళల జట్టుపై ఇలా కాసుల వర్షం కురుస్తున్న వేళ, ఒకప్పుడు వారికి కనీసం మ్యాచ్ ఫీజులు కూడా ఉండేవి కావని భారత క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో మిథాలీ రాజ్ మాట్లాడుతూ మహిళల క్రికెట్ ప్రస్థానంలోని కష్టాలను గుర్తు చేసుకున్నారు. "ఒకప్పుడు మాకు వార్షిక కాంట్రాక్టులు గానీ, మ్యాచ్ ఫీజులు గానీ ఉండేవి కావు. 2005 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచినప్పుడు కూడా ఒక్కో మ్యాచ్‌కు కేవలం రూ.1,000 మాత్రమే ఇచ్చారు. అది కూడా కేవలం ఆ టోర్నమెంట్‌కు మాత్రమే పరిమితం. అప్పట్లో మహిళల క్రికెట్‌కు పెద్దగా ఆదాయం వచ్చేది కాదు, అందుకే ఫీజులు అడిగే పరిస్థితి ఉండేది కాదు" అని మిథాలీ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారుతొలుత సిరీస్‌కు కొంత మొత్తం, ఆ తర్వాత మ్యాచ్‌కు ఇంత అని ఫీజులు ఇవ్వడం ప్రారంభించారని తెలిపారు.గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్టోబర్ 2022 నుంచి బీసీసీఐ పురుష, మహిళా క్రికెటర్లకు సమాన మ్యాచ్ ఫీజు విధానాన్ని అమలు చేస్తోంది. దీని ప్రకారం, ఒక టెస్టు మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ.3 లక్షల చొప్పున క్రీడాకారిణులకు చెల్లిస్తున్నారు.



## అదరగొట్టిన అభిరత్.. హిమాచల్ ప్రదేశ్‌పై హైదరాబాద్ విక్టరీ

రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు బోణీ కొట్టింది. గత రెండు మ్యాచ్‌లను డ్రాతో సరిపెట్టిన హైదరాబాద్.. హిమాచల్‌ప్రదేశ్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.తొలి ఇన్నింగ్స్‌లో హిమాచల్‌ప్రదేశ్ 318 రన్స్ చేయగా.. హైదరాబాద్ 278 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో 303 స్కోరు చేసిన హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 40 రన్స్‌ను కలుపుకుని హైదరాబాద్ ముందు 344 పరుగుల భారీ టార్గెట్ పెట్టింది. ఛేదనలో హైదరాబాద్ ఓపెనర్ అభిరత్ రెడ్డి అదరగొట్టాడు. చివరిరోజైన మంగళవారం భారీ శతకంతో కదం తొక్కి జట్టును గెలిపించాడు. మరో బ్యాటర్ రాహుల్ రాడేశ్(66) కూడా హాఫ్ సెంచరీతో రాణించాడు. అభిరత్‌తో కలిసి 145 రన్స్ జోడించిన తర్వాత అవుటయ్యాడు. కానీ, అభిరత్ జట్టుకు అండగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు అతను ఏమాత్రం పట్టుదల కోల్పోలేదు.



# చక్కని ఆరోగ్యం

## మైదా పిండి వంటకాలు తింటున్నారా..?

మైదా మన ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..? మనం బయట తినే చాలా రకాల ఆహారాల్లో మైదా పిండినే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గోధుమ పిండిలోని ఫైబర్‌ను పూర్తిగా తొలగించి రీఫైన్ చేసి ఈ మైదా పిండిని తయారు చేస్తారు. అందువల్ల మైదా పిండిలో కార్బోహైడ్రేట్లు ఇకపై అస్సలు ముట్టరుగాక ముట్టరు.. మైదాను తరచూ తింటూ ఉండటం వల్ల దీర్ఘకాలంలో షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే షుగర్ ఉన్నవారు మైదాను తింటే షుగర్ మరింత పెరిగి ప్రాణాపాయం సంభవించే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక మైదా మనకు పూర్తిగా హానికరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీంతో శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా గ్రహించలేవు. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘ కాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ముఖ్యంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే మైదాను తింటే ఆకలి అంత త్వరగా తీరదు. దీంతో ఆహారం మరింతగా తింటారు. దీని వల్ల శరీరం శక్తిని కోల్పోయినట్లు అవుతుంది. నీరసంగా మారుతారు. అలసటగా అనిపిస్తుంది. అలాగే మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. కనుక మైదాకు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తు న్నారు. మైదాతో తయారు చేసిన ఆహారాలను తినకుండా మనస్సును డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆయా ఆహారా లకు బదులుగా పండ్లు, నట్స్, విత్తనాలను తినాలి. ఇవి ఆకలిని తగ్గించడమే కాదు, పోషకాలను కూడా అంది స్తాయి. శరీర బరువు తగ్గేందుకు, షుగర్ లెవల్స్ అదుపులో ఉండేందుకు సహాయం చేస్తాయి. రోగాలను తగ్గించడంలో దోహదపడతాయి.



అధికంగా ఉంటాయి. అంతే తప్ప మన ఆరోగ్యానికి ఎలాంటి మేలు లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మనం తింటున్న తెల్లటి విషం ఈ మైదా అంటున్నారు నిపుణులు. మైదా వల్ల కలిగే నష్టాలు తెలిస్తే

## ఎప్పుడు పళ్లు తోముకోవడం మంచిది

నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే దంత సమస్యలు, చిగుళ్ల జబ్బులు, చివరికి నోటి క్యాన్సర్ వంటి పెద్ద ప్రమాదాలు కూడా రావచ్చు. అందుకే రోజుకు రెండు సార్లు పళ్లు తోముకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఉదయం కంటే రాత్రి భోజనం తర్వాత బ్రష్ చేయడం చాలా అవసరం. ఎందుకు చేయాలి..? శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్నట్లే.. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యం. అయితే చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. నోటి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తే అది అనేక రకాల దంత సమస్యలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ పళ్లు తోముకోవడం తప్పనిసరి. చాలా మంది ఉదయం బ్రష్ చేసినా, ఎప్పుడు బ్రష్ చేయడం ఎక్కువ అవసరం..? అనే సందేహం ఉంటుంది. దీనిపై న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లోని దంత విభాగానికి చెందిన డాక్టర్ బందన పి. మెహతా ముఖ్యమైన సలహాలు ఇచ్చారు. డాక్టర్ వందన మెహతా ప్రకారం.. ఉదయం బ్రష్ చేయడం మంచిదే అయినప్పటికీ, రాత్రిపూట బ్రష్ చేయడం ఇంకా చాలా ముఖ్యం. ఆహార కణాలు: మనం రోజంతా తిన్న తర్వాత ఆహారం యొక్క చిన్న కణాలు దంతాల మధ్య ఖాళీలలో చిక్కుకుపోతాయి. లాలాజలం కొరత: రాత్రిపూట మనం నిద్రించే సమయంలో పగటిపూట కంటే తక్కువ లాలాజలం ఉత్పత్తి అవుతుంది. లాలాజలం నోటిని శుభ్రపరిచే సహజ ఏజెంట్‌గా పనిచేస్తుంది. బ్యాక్టీరియా వృద్ధి: లాలాజలం తక్కువగా ఉండటం వలన నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా ఆహార కణాలను ఆహారంగా తీసుకుని, రాత్రంతా దంతాలపై దాడి చేస్తుంది. తీవ్ర నష్టం: రాత్రి భోజనం తర్వాత పళ్ళు తోముకోకపోతే ఈ బ్యాక్టీరియా దంతాల ఉపరితలం మొత్తాన్ని దెబ్బతీసి, దంతక్షయం, దుర్వాసన వంటి సమస్యలకు దారితీస్తుంది. రాత్రిపూట బ్రష్ చేయడం వల్ల దంత క్షయం మాత్రమే కాకుండా చిగుళ్ల వాపు, దుర్వాసన కూడా నివారించవచ్చని నిపుణులు స్పష్టం చేశారు. అందువల్ల, మంచి నోటి ఆరోగ్యం కోసం ఈ అలవాటును వీలైనంత త్వరగా చేసుకోవడం చాలా మంచిది.



## కివి తింటే ఇన్ని సమస్యలా.. ఈ వ్యక్తులు మాత్రం ముట్టుకోవద్దు..


విటమిన్ సి తో పాటు అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్న కివి పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే మితంగా తీసుకుంటేనే లాభాలు.. కివిని అధిక మొత్తంలో తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కివి వల్ల కలిగే లాభాల గురించి మాత్రమే కాకుండా, దానిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఏర్పడే దుష్ప్ర భావాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. తీవ్రమైన అలెర్జీ: కివిలో ఆక్టినిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ కారణంగా కొంతమందికి అలెర్జీలు రావచ్చు. నోరు లేదా గొంతు దురద పెట్టడం, వాపు రావడం, ఒంటిపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మీకు అరటిపండు, అవకాడో లాంటి వాటికి అలెర్జీ ఉంటే, కివి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. తీవ్రమైన అలెర్జీ: కివిలో ఆక్టినిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ కారణంగా కొంతమందికి అలెర్జీలు రావచ్చు. నోరు లేదా గొంతు దురద పెట్టడం, వాపు రావడం, ఒంటిపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీకు అరటిపండు, అవకాడో లాంటి వాటికి అలెర్జీ ఉంటే, కివి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. నోటిలో మంట: కివిలోని ఎంజైమ్ కారణంగా ఎక్కువగా పండని కివి తిన్నప్పుడు కొంతమందికి నోరు, పెదవులు లేదా గొంతులో జలదరింపు లేదా మంట వస్తుంది. చాలా మందికి ఇది కొద్దిసేపు మాత్రమే ఉంటుంది. మంట తగ్గడానికి పండిన కివి తినండి, తొక్క తీయండి. జీర్ణ సమస్యలు: కివిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదే అయినా మరీ ఎక్కువగా తింటే ఇబ్బందులు వస్తాయి. ఎక్కువగా కివి తింటే గ్యాస్, ఉబ్బరం, లేదా విరేచనాలు కావచ్చు. రోజుకు ఒకటి లేదా రెండు కివీలు మాత్రమే తినండి. వాటిని ఖాళీ కడుపుతో తినకుండా ఉండండి. మందులతో సమస్య: కివిలో పొటాషియం ఉంటుంది. గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు కోసం మందులు తీసుకునేవారు కివిని ఎక్కువ తీసుకుంటే.. రక్తంలో పొటాషియం స్థాయిలు పెరిగి సమస్యలు రావచ్చు. అలాగే రక్తాన్ని పలచబరిచే మందులు తీసుకునేవారు కివి ఎక్కువగా తినే ముందు డాక్టర్‌ను సంప్రదించడం చాలా ముఖ్యం. చర్మంపై దద్దుర్లు: కివి తొక్కపై ఉండే సన్నని వెంట్రుకల వంటి ఫైబర్స్ చర్మానికి తగిలినా లేదా కివి తిన్నా అలెర్జీ ఉన్నవారికి చర్మంపై దురద లేదా ఎరుపు దద్దుర్లు రావచ్చు. దద్దుర్లు వస్తే ఆ ప్రాంతాన్ని శుభ్రంగా కడగండి. కాగా కివి ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ దాన్ని మితంగా తినడం చాలా ముఖ్యం.



## మూడు పూటలా అన్నం తింటున్నారా?

అన్నం ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలొస్తాయని తరచూ మనం వింటూనే ఉంటాం.. ఎందుకంటే.. అన్నంలో కార్బోహైడ్రేట్లు అధిక పరిమాణంలో ఉంటాయి. కాబట్టి రోజు అన్నం అతిగా తినడం అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎక్కువ మొత్తంలో అన్నం తినడం వల్ల శరీరానికి కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. దీనివల్ల శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉండదు. చాలా మందిలో అన్నం అతిగా తినడం వల్ల శరీరక సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. అన్నం ఎక్కువగా తింటే జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. దీని కారణంగా కడుపు నొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. అన్నం తింటే శరీర బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అన్నంలో కొవ్వు పరిమాణాలు తక్కువ మోతాదులో లభిస్తాయి. ఇది గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తాయని నిపుణులు అంటున్నారు. రైస్‌లో నియాసిన్, థయామిన్, ఐరన్‌తో పాటు మెగ్నీషియం కూడా అధికంగా లభిస్తాయి. వీటి వల్ల కూడా కొందరిలో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రైస్‌లో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాలను పెంచుతుంది. అన్నంలోని కార్బోహైడ్రేట్లు మెదడుపై ప్రభావం చూపి.. అనేక రకాల అనారోగ్య సమస్యకు దారి తీస్తుందని చెబుతు న్నారు. అలాగే, అన్నంలో చక్కెర పరిమాణాలు కూడా అధికంగా ఉంటాయి. ఇది దీర్ఘ కాలిక వ్యాధులకు దారి తీస్తుంది. అన్నం ఎక్కువగా తింటే అజీర్ణం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా వస్తాయి. గుండె సంబంధిత వ్యాధులు కూడా వస్తాయి. అన్నం తినడం వల్ల ఉత్పత్తి అయ్యే రసాయనాలు కాలేయాన్ని దెబ్బతిస్తాయి. ఎక్కువ మొత్తంలో అన్నం తినడం వల్ల శరీరానికి కార్బో హైడ్రేట్లు లభిస్తాయి. దీనివల్ల శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉండదు. పోషకాలు తగినంత పరిమాణంలో లభించవు. చిన్న చిన్న పనులకే తరచుగా అలసిపోతుంటాం.




## స్ట్రాబెర్రీలు తింటే కలిగే ప్రయోజనాలు..

స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. వాటి తీపి, పుల్లని రుచి చాలా మందిని ఇష్ట పడేలా చేస్తుంది. ఇంకా, వాటి వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఒక అధ్యయనంలో స్ట్రాబెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. స్ట్రాబెర్రీలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు ఉన్న వృద్ధులకు స్ట్రాబెర్రీలు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో పొటాషియం అధికంగా ఉంటుందని, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయ పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. స్ట్రాబెరీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగనివ్వకుండా చేస్తాయి. అంతేకాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకానికి చికిత్స చేస్తుంది . స్ట్రాబెరీలో విటమిన్ సి ఉంటుంది. ఇది సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. స్ట్రాబెరీలో ఉండే విటమిన్ సి, ఎలెజిక్ యాసిడ్ కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం సన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉండే ఈ పండు వృద్ధాప్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.



## ఒంట్లో యూరిక్ యాసిడ్ చిటికెలో హాంఫట్!

ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. నేటి కాలంలో దాదాపుగా చాలా మంది ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. ప్రారంభంలో చాలా మంది ఈ యూరిక్ యాసిడ్ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో పాదాల అరికాళ్ళు, మోకాలు, మోచేతులలో నొప్పి మొదలవుతుంది. ఎక్కువసేపు కూర్చుంటే పాదాలు కూడా ఉబ్బుతాయి. ఇక్కడే ఆర్థరైటిస్ కూడా మొదలవుతుంది. యూరిక్ యాసిడ్ ను ప్రారంభంలోనే నివారించగలిగితే మనుముందు సమస్యలను పూర్తిగా అణచివేయవచ్చని వైద్యులు అంటున్నారు. లేదంటే సమస్య పెరుగుతుంది. ఇది మొదట నొప్పితో ప్రారంభమైనప్పటికీ యూరిక్ యాసిడ్ మూత్రపిండాలు, గుండెకు మీద కూడా తీవ్ర ప్రభావాలు చూపుతుంది. యూరిక్ యాసిడ్ లక్షణాలు గుర్తించినప్పుడు సాధారణంగా ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది. పాల కూర, టమోటాలు, పప్పులు, మాంసం, చేప నూనె, కాఫీ, కేకులు, వీటిని అస్సలు తినకూడదు. అయితే మూడు రకాల పండ్లు మాత్రం ఖచ్చితంగా తినాలి. వీటిని క్రమం తప్ప కుండా తింటే, అవి మ్యాజిక్‌లా పని చేస్తాయి. ఒంట్లో యూరిక్ యాసి డ్ వేగంగా తగ్గు తుంది. విటమిన్ సి యూరిక్ యాసిడ్ కు పెద్ద శత్రువు. శరీరంలో విటమిన్ సి స్థాయి పెరిగినప్పుడు యూరిక్ యాసిడ్ మ్యాజిక్‌లా తగ్గుతుంది. కాబట్టి నారింజ, నిమ్మకాయలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఫలితంగా యూరిక్ యాసిడ్ స్థాయి తగ్గడం మీరు గమనిస్తారు. విటమిన్ సి మాత్రమే కాదు. యూరిక్ యాసిడ్ తగ్గించడంలో విటమిన్ ఎ కూడా గొప్పగా పనిచేస్తుంది. ఈ విషయంలో ఆపిల్స్ సరైన పండు. ఆపిల్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ కూడా దూరంగా ఉంటుంది.





# సినిమా



## ఇది పాన్ ఇండియా కంటెంట్..



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని.. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తుండగా ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కాబోతుండగా.. నిర్మాత ప్రేరణ అరోరా మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలు పంచుకున్నారు. 'తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు కల్చర్ అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా అంటే నాకు చాలా ఇన్స్పిరేషన్. కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యామిలీ అన్ని ఎమోషన్స్‌తో తెలుగు చిత్రాలు అద్భుతంగా ఉంటాయి. గొప్ప సినిమాలని ఇండియన్ సినిమాకి తెలుగు సినిమా అందించింది. అలాగే జటాధర చాలా అద్భుతమైన సబ్జెక్టు. ఇందులో ఫ్యామిలీ, ఎమోషన్స్, సూపర్ నేచురల్, మైథలాజికల్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా బ్లెండ్ అయ్యాయి. ఇది పాన్ ఇండియా కంటెంట్. అందుకే హిందీలో కూడా ఈ సినిమాని చేయాలనుకున్నాం. అలా తెలుగు, హిందీలో రెండు భాషల్లోనూ ఈ సినిమాని చేయడం జరిగింది. సినిమా విజువల్‌గా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సీక్వెల్‌లా ఫ్రీక్వెలా అని చెప్పలేము గాని ఈ సినిమాకి కొనసాగింపుగా ఇంకో సినిమా అయితే ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చారు నిర్మాత.

## మరోసారి మెస్మరైజ్ చేస్తున్న రామ్ మిరియాల

'చిట్టి నీ నవ్వంటే లక్ష్మీ పటాసే', 'టిల్లు అన్న డీజే పెడితే..', 'ఛమ్కీల అంగీలేసి..', 'ఊరు పల్లెటూరు..'.. వంటి ఎన్నో సాంగ్స్‌తో మ్యూజిక్ లవర్స్‌కు ఫేవరేట్‌గా మారిపోయిన వెర్సటైల్ సింగర్ రామ్ మిరియాల..'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా టైటిల్ సాంగ్ పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేశారు. 'సంతాన ప్రాప్తిరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు... సంతాన ప్రాప్తిరస్తు ఆశీర్వదిస్తూ, ఆల్ ది బెస్టు, నెత్తిన జిలకర బెల్లం పెట్టు, మంగళసూత్రం మెళ్లోన కట్టు, లక్షలు వోసి దావత్ వెట్టు, కొత్తగ వేరే కాపురమెట్టు,




నీదేమో నైట్ షిఫ్టు, నీ వైపుది మార్నింగ్ షిఫ్టు, వీకెండ్‌లో రొమాన్స్ కు ప్లానింగ్ చేసి లెక్కలుగట్టు...' అంటూ ప్రస్తుత కాలంలో యూత్ మ్యారీడ్ లైఫ్ స్టైల్‌ను చూపిస్తూ సాగుతున్న ఈ సాంగ్ ప్రజెంట్ ఆకట్టుకుంటుంది. కాగా.. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్‌టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించారు. పాజిటివ్ ఎక్స్‌పెక్టేషన్ మధ్య ఈ మూవీ ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతుండగా.. ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం.

## శ్రీలీలను కాపాడాల్సింది ఆ శక్తే..


టాలీవుడ్లో చాలా తక్కువ టైంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అమ్మాయి.. శ్రీలీల. కర్ణాటకలో పెరగడం వల్ల పేరుకు ఆమె కన్నడ అమ్మాయి కానీ.. తన మూలాలు తెలుగువే. అందుకే తనను తెలుగు హీరోయిన్‌గానే చూస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. శ్రీలీల తొలి చిత్రం పెళ్ళిసందడిలో తన అందం, అభినయం, నృత్య ప్రతిభ ప్రేక్షకులను ఆకట్టుకుని తనకు అవకాశాలు తెచ్చిపెట్టాయి. రెండో సినిమా ధమాకా బ్లాక్ బస్టర్ కావడంతో శ్రీలీల పెద్ద స్టార్ హీరోయిన్ అయి పోయింది. మహేష్ బాబు సహా చాలామంది స్టార్లతో సినిమాలు చేసింది. ఐతే ఛాన్సులకైతే లోటు లేదు కానీ.. శ్రీలీలకు విజయాలు మాత్రం దక్కట్లేదు. గత మూడేళ్లలో ఆమె అరడజనుకు పైగా ఫ్లాపులను ఖాతాలో వేసుకుంది. తాజాగా మాస్ జాతర రూపంలో



ఆమెకు మరో డిజాస్టర్ ఎదురైంది. ఫ్లాపులకు హీరోయిన్లను బాధ్యులను చేయలేం కానీ.. ఈ సినిమాల్లో శ్రీలీల పాత్రలు రొటీన్ అయిపోతుండడం, తన పెర్ఫామెన్స్ విషయంలో నెగెటివ్ రిమార్క్స్ వస్తుండడమే ఆమెకు మైనస్ అవుతోంది. ఏదైనా సినిమాలో శ్రీలీల ఉందంటే తనది రొటీన్ గ్లామర్ రోల్ అయి ఉంటుంది. డ్యాన్సులు తప్ప పెర్ఫామెన్స్ ఆశించలేం అనే అభిప్రాయం బలపడిపోతోంది. ఐతే ఈ అభిప్రాయాన్ని మార్చే సినిమా ఒకటి శ్రీలీల చేస్తోంది. అదే.. పరాశక్తి. గురు, ఆకాశం నీకు హద్దురా చిత్రాలతో గొప్ప దర్శకురాలిగా పేరు సంపాదించిన సుధ కొంగర ఈ చిత్రాన్ని రూపొందిస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో అథర్వ మరో హీరో. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోతోనే అందరిలోనూ ఆసక్తి రేకెత్తించింది. అందులో శ్రీలీల లుక్ భలేగా అనిపించింది. ఆ ప్రోమో చూస్తే ఇది బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా కనిపించింది. శ్రీలీల కూడా పెర్ఫామెన్స్‌కు మంచి స్కోప్ ఉన్న పాత్రే చేస్తున్నట్లుంది అందులో.

## రామ్ చేస్తున్నది రిస్కే కాదా?

వరుసగా మాస్ సినిమాలు చేసి కొంచెం మొహం మొత్తించేసిన యువ కథానాయకుడు రామ్.. ఇప్పుడు రూటు మార్చాడు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' లాంటి వెరైటీ మూవీతో అతను ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇది ఒక స్టార్ హీరోకు వీరాభిమాని అయిన కుర్రాడి కథ. 'బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్' అంటూ క్యాప్షన్ కూడా పెట్టారీ సినిమాకు. ఈ చిత్రంలో స్టార్ హీరోగా ఉపేంద్ర నటిస్తున్నాడు. కానీ కథంతా ఆ హీరో అభిమాని అయిన రామ్ చుట్టూ తిరుగుతుంది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్ బాబు ఈ చిత్రాన్ని రూపొందించాడు. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని నవంబరు 28న రిలీజ్ చేయబోతున్న సంగతి తెలిసిందే. సాధారణంగా రిలీజ్‌కు ఒక రోజు ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ పడతాయి. భారత కాలమానం ప్రకారం చూస్తే.. రిలీజ్ రోజుకు ముందు అర్ధరాత్రి ఈ షోలు మొదలవుతాయి. ఐతే 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీం.. రెండు రోజుల ముందే యుఎస్ ప్రిమియర్స్ ప్లాన్ చేసుకుంది. అంటే ఇండియన్ టైం ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే షోలు మొదలైపోతాయి. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కంటే ఒక రోజు



ముందే టాక్ బయటికి వచ్చేస్తుంది. ఇలా ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ వేయడంలో రిస్క్ కూడా ఉంది. గతంలో 'వీర భోగ వసంత రాయలు' అనే సినిమాకు మూడు రోజుల ముందు ప్రిమియర్స్ వేశారు. దానికి బ్యాడ్ టాక్ వచ్చి సినిమాకు బాగా డ్యామేజ్ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కు ముందే సినిమా డిజాస్టర్ అయిపోయింది. ఆ అనుభవం గురించి 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీంకు తెలిసే ఉండొచ్చు. అయినా సినిమా మీద నమ్మకంతో ధైర్యం చేస్తోంది.

## క్రైమ్ థ్రిల్లర్ సీక్వెల్ అప్‌డేట్

ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే తన నటనతో ఆకట్టుకున్న వర్ష బొల్లమ్మ.. ప్రదాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శ కత్వం వహించిన ఈ క్రైం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఈ ఏడాది ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతూ మంచి ఆదరణ దక్కించుకుంది. 1990ల కాలంలో శ్రీకాకుళంలోని రేపల్లె లో అడవి గుట్ట, మహిళల మిస్సింగ్ నేపథ్యంలో ట్విస్టులతో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ సిరీస్ లాస్ట్‌లో సస్పెన్స్‌గా ఆగిపోయింది. దీంతో ఈ సిరీస్‌కు సీక్వెల్ ఉండబోతున్నట్లు వార్తలు రాగా.. ఇప్పుడు దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తూ.. 'నువ్వు చూస్తున్నావు.. మేము నిన్ను చూస్తున్నాం.. సిద్ధంగా ఉండండి కనకం వచ్చే నెలలో రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రాబోతున్నది' అంటూ ప్రకటించారు. వచ్చే నెల నుంచి డబుల్ ఫైర్‌తో కానిస్టేబుల్ కనకం తిరిగి రాబోతుందని ట్వీట్ ద్వారా వెల్లడించగా.. ఫుల్ ఖుష్ అవుతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్టులో రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల, రమణ భార్గవ్, కంచరపాలెం కిశోర్, జ్వాల కోటి, రాకేందు మౌళి తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు.



## అప్పుడే ఓటీటీలోకి తెలుసు కదా..




సిద్ధు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'తెలుసు కదా'. ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించారు. వైవా హర్ష ప్రధాన పాత్రలో నటించి మెప్పించిన ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహించాడు. రిలీజ్‌కు ముందు ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో.. సినిమాపై ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ అయింది. ఇక భారీ అంచనాల మధ్య ఈ మూవీ అక్టోబర్ 17 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వచ్చి.. కేవలం మిక్సిడ్ టాక్‌కే పరిమితం అయింది. దీంతో ఈ సినిమాపై కావాలనే నెగిటివిటీ స్ప్రెడ్ చేశారంటూ చిత్ర బృందం కూడా మీడియా ముందు మాట్లాడిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. రిలీజైన 15 రోజులకే ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వైరల్ అవుతున్నది. ఈ మూవీ ఓటీటీ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూ. 22 కోట్లకు దక్కించుకోగా.. ఈనెల 13న నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు టాక్. అయితే.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.

## రాజా సాబ్ రాకలో ఆలస్యం లేదు

ఇంకో రెండు నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ది రాజా సాబ్ చెప్పిన డేట్ కి వస్తుందా రాదానే ప్రచారం సోషల్ మీడియాలో గట్టిగా తిరిగింది. కొన్ని హ్యాండిల్స్ ఏకంగా వాయిదా ప్రచారం చేయడంతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారిక ప్రకటన ఇచ్చింది. జనవరి 9 రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు లేదని, సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, పుకార్లు ఏవీ నమ్మొద్దని ఒక సుదీర్ఘమైన నోట్ విడుదల చేసింది. త్వరలో స్పిరిట్ షూటింగ్ మొదలుకాబోతున్న నేపథ్యంలో రాజా సాబ్ కు సంబంధించి ప్రభాస్ పనులన్నీ ఈ నెలలోనే పూర్తి చేయాల్సి



ఉంటుంది. అందుకే స్పీడ్ పెంచారు. మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్ డ్రామాకు సంబంధించి ప్రధాన ఆర్టిస్టుల డబ్బింగ్ దాదాపుగా పూర్తయ్యిందని ఇన్ సైడ్ టాక్. ప్రభాస్ ఒకటే పెండింగ్ ఉందట. తమన్ అఖండ 2 వర్క్ పూర్తి కాగానే రాజా సాబ్ రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. కంటెంట్ మాములుది కాదు కాబట్టి ఈసారి ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇంతకీ పాటలు ఎలా ఉంటాయనే సస్పెన్స్ ఇంకా తొలగిపోలేదు. మొదటి ఆడియో సింగల్ ఎప్పుడెప్పుడాని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎప్పుడో రిలీజయ్యే పెద్ది అప్డేట్స్ వచ్చాయి కానీ రాజా సాబ్ వి లేట్ కావడం మీద అభిమానులు అసహనంగా ఉన్నారు. సంక్రాంతి పోటీ ఎంత ఉన్నప్పటికీ రాజా సాబ్ మీద నిర్మాతలకున్న ధీమా వేరే లెవెల్ లో ఉంది. మరో వెయ్యి కోట్ల గ్రాసర్ ఖాయమనే నమ్మకంతో బయ్యర్లున్నారు.

# పోలీస్ శాఖలో ఎస్టీలకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలి

**సామాజిక జాతీయ ఉద్యమ నేత నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయక్**



**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** పోలీస్ శాఖలలో ఎస్టీ కులస్తులకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష ధోరణి అవలంబిస్తుందని సామాజిక ఉద్యమ నేత నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎస్టీలకు ప్రమోషన్ కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలుపుతూ, దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్న ఎస్టి గిరిజన ఉద్యోగస్తులకు అన్యాయమే జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ను పోలీసు ఉన్నత అధికారులు నెపోటిజం, బ్యూరో క్రసి విధానాలు పాటిస్తూ తక్కువ ఎక్కువ అనే అహంకార ధోరణితో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా కొంతమందికే ప్రమోషన్ కల్పిస్తూ. మరి కొంతమందిని జోన్ల పేరుతో టీఏడిఎ సరెండర్ రాకపోవడం చూస్తే ఉన్నతాధికారుల ఆదేశాలను రాజకీయ నాయకుల ఒత్తిడికీ తలగుతున్నట్లు అనిపిస్తుందని తెలుపుతూ, జూనియర్లకు ప్రమోషన్ కల్పించడంతో సర్వీస్ ఉన్న సీనియర్లు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎస్టీ పోలీసులను సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ అంటూ, ఆరు శాతం రిజర్వేషన్ కూడా అమలు కావట్లేదని తెలుపుతూ, ఆర్టిఏ చట్టాన్ని కొంతమంది అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.

## మృతదేహాలకు పూలమాల వేసిన మాజీ ఎంపీపీ వేములపల్లి



**ఖానాపురం, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):** మండలలోని ఇరువురు మృతిచెందగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఇరువురి మృతదేహాలను సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన బోడ హట్య(80), మంగళవారిపేట గ్రామానికి చెందిన కొచ్చర్ల లక్ష్మి(36) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలునాయక్, మాజీ సర్పంచ్ లావుడియా రమేష్ నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ భూష బోయిన రాజుయాదవ్, నాయకులు మక్కా వెంకన్న, గొంది నరసయ్య, మర్రి రామస్వామి, బోడ పూలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధులు సోకుండా టీకాలు

**గ్రామ కార్యదర్శి వరుణ్ కుమార్**

**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** మండలంలోని దబీర్‌పేట గ్రామంలోని గురువారం ఉదయం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి బృందం పశువులకు టీకాలను ఉచితంగా వేయబడనని గ్రామ రైతులకు గ్రామ కార్యదర్శి అంబాటి వరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేయించుకోవాలని గ్రామ రైతులకు ప్రజలకు కార్యదర్శి తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌన దీక్ష

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్**



**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు గురువారం నర్సంపేటలోని అంబేద్కర్ విగ్రహ వద్ద నిర్వహించే మౌన దీక్షను విజయవంతం చేయాలని బీసీలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బూస అశోక్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గురువారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నర్సంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే మౌన దీక్షకు మండలంలోని బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి మౌన దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**అమరవీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలి**

**అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ**

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు**

**ఖానాపురం, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):** అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ అమరుడు కామ్రేడ్ మురళి అన్న స్మారక స్థూపం వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు జెండా ఆవిష్కరించారు. ఈనెల 9 వరకు నిర్వహించె అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను జరుపాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు కామ్రేడ్ దండుగుల సంపత్ కుమార్, నాయకులు కామ్రేడ్స్ నారగోని శ్రీను, గట్ల సతీష్, గుండగాని హేమంత్, చిర్ర క్రాంతికుమార్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అటవీ చెక్పోస్ట్‌ను ప్రారంభించిన ఎఫ్డిఓ



**జన్నారం, నవంబర్ 5(వుదయం విలేకరి)** కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు అటవీ చెక్ పోస్ట్ ను ప్రారంభించామని ఎఫ్డిఓ రామ్మోహన్ పేర్కొన్నారు.జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను బుధవారం ఉదయం అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎఫ్డిఓ మాట్లాడుతూ కలప అక్రమ రవాణా మార్గాలను గుర్తించి అందులో భాగంగా చెక్పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.వన్యప్రాణుల ను వేటాడినా,ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ డి ఓ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**జన్నారం, నవంబర్ 5(వుదయం విలేఖరి)** అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని రేంజ్ కు తరలించినట్లు ఇందనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.బుధవారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు బీట్ లోని ఇకో సెన్సిటివ్ జోన్ లోకి ప్రవేశించిన కోవా నవీన్,పెంద్రం మాణిక్ రావు లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎఫ్డిఓ ఆదేశాలతో అట్టి ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాచేయడం చట్ట రిత్యా నేరమని అలా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు రాజేశ్వర్, రవి, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అచ్చంపేట డాక్టర్ వంశీకృష్ణ



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బోరబండలోనీ విద్యానగర్ కాలనీ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న.. ఉపాధ్యక్షులు అచ్చంపేట డాక్టర్ వంశీకృష్ణ. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపించాలని, ఉద్ధృతంగా పర్యటిస్తు, అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా బోరబండ లోని ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి, హస్తం గుర్తుకు ఓటేసే గెలిపించాలని అభ్యర్థించారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**వెల్దండ నవంబర్ 5 వుదయం (ప్రతినిధి)** మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాలలోని దేవాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని చౌక్కా నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ. విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, పుల్లయ్య, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా రామాలయంలో కార్తీక సత్యనారాయణ స్వామి వ్రతాలు..

**36 మంది దంపతులచే కార్తీక వ్రతాలు.. భక్తులకు అన్నప్రసాద పంపిణీ**



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా బుధవారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 36మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగానిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధిస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం,శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు.ఆలయ ఆవరణలోనిశివాలయంలోపరమశివునికి భక్తులు అభిషేక పూజలు, ఎండబెట్ల గ్రామంలోని భీమవరం శివాలయంలో భక్తులు అభిషేక పూజలు చేశారు. రామాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దీపోత్సవం భక్తిశ్రద్ధలతో చేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 825మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, టి.మల్లేష్, రమాదేవి, రత్నమాల, శారద, నారాయణ, శివ, పుల్లయ్య, మన్యపు రెడ్డి, బాలస్వామి, చారి, నరసింహ గౌడ్, రాజు, గొల్లరాములు సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పకృతి ఒడిలో జిల్లా కలెక్టర్



**చంద్రుగొండ నవంబర్ 5: (వుదయం ప్రతినిధి)** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సాధారణ పౌరునిగా బుధవారం చంద్రు గొండ మండలం, బెండాలపాడు గ్రామ శివారులోని (కనకాద్రి) గుట్టలను సందర్శించారు. స్థానిక బెండాలపాడులోని ఆదివాసీ గిరిజనుల తో కలిసి సాధారణ వ్యక్తిగా ఉదయం ఏడు గంటల నుండి అడవిలోకి, కాలినడకతో పకృతి అందాలను ఆస్వాదించుకుంటూ, గుట్టలపై గల కాకతీయుల కాలంలో కట్టిన వీరభద్రునని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్ట పై కాకతీయులు నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కట్టడాలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఈ కట్టడాలను మరియు ప్రాచీన కాల దేవాలయం ను రక్షించుకోవడం మన బాధ్యతని, ఈ సంపదను రాబోయే తరాలకు కూడా మనం అందించాలని అని అన్నారు.. త్వరలోనే ఈ అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా కనకాద్రి గుట్టపై ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద, హస్తాల వీరన్న స్వామి వారి వద్ద , సమ్మక్క సారక్క గద్దల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేపిస్తానని అన్నారు. బెండాలపాడు గ్రామంలో గల వెదురుతో తయారు చేసే బ్యాంబో కస్టర్ ఆయన సందర్శించారు. గిరిజనులు తయారు చేసే వెదురు ఉత్పదలను చూసి వాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ, డిప్యూటీ కలెక్టర్ మురళి దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మరకాల రవీందర్ రెడ్డి, హెూటల్ నాగ, వెంకటేష్, బచ్చుళ్ళ వెంకటేష్, కారం నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ గేమ్స్, స్పోర్ట్స్ క్రీడలకు సర్వం సిద్ధం ..



**ములుగు నవంబర్ 05 (వుదయం ప్రతినిది)** ములుగు జిల్లాలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 11వ జోనల్ మీట్ క్రీడలు మూడు రోజులు జరగనున్నాయి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ 202526 సంవత్సరానికి గాను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జూన్ 1 కాలేశ్వరం జోన్ నుంచి ఐదు జిల్లాల నుండి మొత్తం 11 విద్యాసంస్థలు ప్రతి విద్యా సంస్థల తరపున 85 మంది చొప్పున అండర్ 14 అండర్ 17 అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగా మూడు రోజులు ఆడనున్నారు సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు మరియు వసతులు కల్పించడం జరిగింది. అన్ని రకాల క్రీడలకు కావలసిన స్థలం కేటాయించడం జరిగింది. ఆరో తారీకు జరగబోయే జోనల్ లెవెల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సాంఘిక సంక్షేమ గురుకుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐఏఎస్ ఎస్పీ శబరిస్ ఐపీఎస్ జిల్లా అధికారులను ఆహ్వానించడం జరిగింది. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుంది. అదేవిధంగా మంచి ఆహారం వసతులు కల్పించబడతాయి ఈ కార్యక్రమంలో జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ వెంకటేశ్వర్లు భూపాలపల్లి జిల్లా డిసిఓ గోల్కొండ బిక్షపతి పీడీ వెంకటరెడ్డి వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి అధ్యాపక బృందం సురేష్ బాబు ప్రభాకర్ శ్రీను సుధాకర్ ఉపాధ్యాయులు యాదగిరి రామచంద్రం బ్రహ్మచారి రజిని మమత సదయ్య దయానంద్ ముఖేష్ పిటి చంద్రమౌళి పుల్లయ్య తదితర బృందం పాల్గొన్నారు.

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**భక్తులు 140 కుటుంబాలతో కార్తిక వ్రతాలు...**



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి కార్తీక వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో జిల్లాలోని కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 140 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు.ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. ఈ వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅర్చకులు జయంత్,శుక్లా, అరవింద్, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్, శేఖర్, సుబ్రహ్మణ్యం, సూర్య కళ, భక్తులు శివుడు, శైలజ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్, పురుషోత్తం, బాబయ్య, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజనులతో కిటకిటలాడుతున్న ఆలయాలు



కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కితకితలు ఆడుతున్న ఆలయాలు

**నర్సంపేట నవంబర్ 5 వుదయం ప్రతినిధి** కార్తీక పౌర్ణమి సందర్భంగా నర్సంపేటలోని శివాంజనేయ స్వామి ఆలయం, శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం, మాదన్నపేట కట్టపై శివాలయం, ద్వారక పేటలోని శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ దేవ దీపావళి అని కూడా అంటారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించినరోజే కార్తీక పౌర్ణమి అను చరిత్ర చెబుతోంది. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే తెలిసీ తెలీక మనం చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయని, కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం అన్ని శాస్త్రం చెబుతుంది. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి. పౌర్ణమినాడు చేసే దీపారాధన చాలా విశిష్టమైంది, సాధారణంగా కృత్తిక నక్షత్రం కార్తీక పౌర్ణమి కలిసి వస్తుంటాయి. ఈ నక్షత్రంలో దీపారాధన చేయడం శ్రేష్టం. ఈ నక్షత్రంలో చేసే దీపారాధనకు కృత్తిక దీపం అనే పేరుకూడా ఉంది. ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్" అనే ఈ మంత్రాన్ని 108సార్లు జపించాలి. ఈ కార్తీక పౌర్ణమి రోజు స్నానం చేసి దీపం వెలిగించడం వల్ల అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుంది. ఇలా ఇవాళ దీపం వెలిగించడం వల్ల అన్ని కోరికలు తీరుతాయి. కార్తీక పౌర్ణమినాడు నమక, చమక, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడౌతాడని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకపౌర్ణమి రోజు తులసికోటలో తులసి మొక్కతోపాటు ఉసిరికొమ్మ (కాయలతో) పెట్టి తులసి చెట్టుపక్కన రాధాకృష్ణుని విగ్రహాన్ని వుంచి పూజిస్తే యువతులు కోరుకున్న వ్యక్తి భర్తగా వస్తాడని ప్రతీతి. ఈ కార్తీకపౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం వల్ల దారిద్యం తొలగిపోతుంది. ఈ రోజు లలితాదేవిని సహస్రనామాలతో పూజిస్తే ఆ దేవి మనకు సకల ఐశ్వర్యాలు కలిగిస్తుంది. ఈ కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేయడంవల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని, ఆరిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుందని పూర్వీకులు చెబుతుంటారు.ఈ పవిత్ర దినాన విష్ణువాలయంలో స్థంబదీపం పెట్టిన వారు శ్రీమహావిష్ణువుకి ప్రీతివంతులవుతారు. ఈ దీపాన్ని చూసినవారి పాపాలు పటాపంచలవుతాయని విశ్వసిస్తారు. స్థంబ దీపం పెట్టని వారి పితృదేవతలకు నరక విముక్తి కలగదంటారని నానుడి.

## గద్వాలలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వృత్తి మరొకరికి తీవ్ర గాయాలు



**గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారం సాయంత్రం దారుణ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డివైడర్ను ఢీ కొట్టిన బైక్ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించగా మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గద్వాల పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మీనాక్షి లాడ్జి వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అతి వేగంగా వచ్చి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. మరణించిన ఇద్దరు వ్యక్తులు గద్వాల పట్టణానికి చెందినవారుగా గుర్తించారు. బలంగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ప్రమాద సమయంలో ముగ్గురూ ఒకే బైక్ పై ప్రయాణిస్తూ మద్యం సేవించి ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మద్యం మత్తు, అతి వేగమే ఈ ఘోరానికి కారణమని భావిస్తున్నారు.

వుదయం



## మంత్రి నారా లోకేష్ ను కలిసి నిర్వాసితుల సమస్యలను వివరించిన గడేసుల రంజిత్ కుమార్



చింతూరు నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ ఆర్టిజిఎస్ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి పోలవరం విలీన మండలాలైన కూనవరం పురం చింతూరు ఏటపాక మండలాల్లో ఉన్న పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో వస్తున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఇంకా కొన్ని మండలాల్లో జరగవలసిన భూసేకరణ గురించి వాటి పరిహారం గురించి నారా లోకేష్ కి వివరించడం జరిగింది అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే శబరి గోదావరి నదుల వరదల వలన ఇబ్బందుల పడుతున్న గ్రామాల గురించీ ఆ గ్రామాలలో ఉన్న సమస్యలు గురించి వివరించి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని లోకేష్ ని కోరడం జరిగింది అదేవిధంగా కూనవరం మండలంలో మొదటి కాంటూరు 41.15 పరిధిలోకి రాని గ్రామాలు పోచవరం కాచవరం పంచాయతీలు వీటిని 2006 లో రెవెన్యూ శాఖ వారు మెరూన్ గ్రామాలుగా ప్రకటించిన పిదప ఈ పంచాయతీలకు కాంటూరు లెక్కలు ప్రకారం కాకుండ సబ్ మెర్జ్ గ్రామాలుగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వర్తించేలా చూడాలని కోరడం జరిగింది అదేవిధంగా వెంకటాయపాలెం కరకగూడెం చుచిరేవులగూడెం దూగుట్ట గొమ్ముగూడెం అదేవిధగా శబరి నది ప్రవాహం ఉన్న ప్రాంతం లో ఉన్న అభిచర్ల రేగులపాడు మరికొన్ని గ్రామాలులో శబరి నది వరద వలన తరచూ వచ్చే సమస్యలు గురించి వివరించడం జరిగింది అదేవిధంగా ఏటపాక మండలంలో మొదటి 41.15 కాంటూరు పరిధిలోకి ఒక్క గ్రామం కూడా రాకపోవటం చాలా బాధాకరం అని నందిగామ మురుమూరు గన్నవరం నెల్లిపాక చోడవరం ఇలా మరికొన్ని గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా చేర్చి ఆ గ్రామాలలో భూసేకరణ చేసి పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చి అక్కడి ప్రజల సమస్యలను తీర్చాలని అందుకు తగినట్టుగా ఈ నాలుగు మండలాల్లో మరొక్క సారి క్షేత్రస్థాయిలో లేడార్ సర్వే చేసి గోదావరి శబరి నదుల వరదలకు ముంపుకు గురి అయ్యే గ్రామాల వాస్తవ లెక్కలు తీసి పోలవరం విలీన మండలాల ప్రజలను ఆదుకోవాలని మంత్రిని కోరడం జరిగింది దీనికి నారా లోకేష్ స్పందించి పోలవరం విలీన మండలాల్లో పోలవరం ప్యాకేజ్ సమస్యలను మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆహార్ హెూమ్ ఫుడ్స్ ఘనంగా ప్రారంభం ....



కర్నూలు నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):కర్నూల్ పట్టణం లో వెంకటరమణ కాలనీ మెయిన్ రోడ్ లో ఆహార్ హెూమ్ ఫుడ్స్ అండ్ స్వీట్స్ షాపును మాధవరెడ్డి, ఉదయ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ ఆహార్ హెూమ్ ఫుడ్స్ ను కర్నూల్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బ్రాంచ్ ను ఓపెన్ చేయకముందే మా బ్రాంచ్ లు అనంతపురంలో రెండు కలవన్నారు అనంతపురంలో మా షాపుల కు మంచి గుర్తింపు ఉందన్నారు కారణం హెూమ్ ఫుడ్స్ ను ప్రజలకు అందిస్తామన్నారు. కర్నూలులో ఈ షాపు మొదటిది అన్నారు దీనిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎందుకంటే మారుతున్న కాలంలో ఇంటి వంటలని ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారన్నారు కావున మా షాపులో మంచి నాణ్యమైన నెయ్యితో, బెల్లంతో స్వీట్స్ ను తయారు చేస్తామన్నారు. మన షాపులో నువ్వు లడ్డు, బర్ఫీ, రవ్వ లడ్డు, ఉలవ లడ్డు, మిల్లెట్ లడ్డు, ఓలిగలు అన్ని రకాలైన పిండి పదార్థాలు దొరుకునన్నారు మన షాపులో నిప్పట్లు స్పెషల్ గా దొరుకునన్నారు. మన షాపులో 75% స్వీట్లను బెల్లంతో తయారు చేస్తామన్నారు. ఇక్కడ స్టార్టింగ్ కిలోగ్రామ్ 280 నుండి 700 రూపాయల వరకు ప్రైస్ కలదు అన్నారు. కొంతమంది కస్టమర్లు అనంతపురంలో ఈ షాపులను సందర్శించి స్వీట్స్ ను తీసుకెళ్లామన్నారు కర్నూలులో కూడా ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు ఎందుకంటే స్వీట్స్ చాలా రుచికరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల భీష్మారావు కి ఘన నివాళి.



చింతూరు, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): కామ్రేడ్ బత్తుల భీష్మరావు మృతి చెంది నేటికి 40 ఏళ్ళు ఆనాడు ఈ ప్రాంతంలో ఆదివాసులు నిరుపేదల పట్ల ఈ ప్రాంతంలోని దోపిడీదారులు వెట్టి సాకిరికి ఫారెస్ట్ దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు చేసిన మహా నాయకుడు బత్తుల భీష్మా రావు. సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ, మరియు కుటుంబ సభ్యులు 40 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది చింతూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు చింతూరు మండలం పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, భార్య హైమావతి, కుమారుడు లెనిన్, కుమార్తె అన్నదమ్ములు కుటుంబ సభ్యులు హాజరవడం జరిగింది, సందర్భంగా ఈ సందర్భంగా భార్య హైమావతి మాట్లాడుతూ ఆనాడు 1985 ఈ ప్రాంతంలోని పేద ప్రజల దోపిడీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ సిపిఎం పార్టీ పోరాటాల తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి ప్రజలను పోరాటాల వైపు మళ్ళించి నాయకుడిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆనాడు ఈ ప్రాంతంలో ఉన్న రాడికల్స్ నక్సల్స్ అనేకసార్లు బెదిరింపులు హెచ్చరికలు చేసిన ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరగడమే నా పోరాటానికి చివరి శ్వాస వరకు అంకితమై ఉంటానని ప్రజలే నాకు మార్గదర్శకులు అంటూ ప్రజల్లోనే ఉన్నారని అందుకే నేటికీ ఈ ప్రాంతం అభివృద్ధిలో ప్రజలలో భీష్మ రావు సిరస్మరణీయుడుగా అమరజీవిగా ప్రజలలో ఉన్నారని అన్నారు ఈ ప్రాంతంలోని పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటుగా ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి సమస్య పరిష్కారం వరకు పోరాటాలలో ఉండటమేనని ఈనాటి పాలకుల ప్రైవేటీకరణ విధానాలను ప్రజలను చైతన్యవంతం చేసి ఈ ప్రాంత ఆదివాసి హక్కులకు పోరాటాలకు న్యాయం జరిగే విధంగా పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు కేంద్రంలోని బిజెపి ఆత్మ నిర్భయ భారత్ అంటూ దేశంలోనే ప్రజా సంపదను కార్పొరేట్ అధినేతలకు దోచి పెట్టేటందుకు విమానాశ్రయాలు, రైల్వేలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ఏ ఒక్కటి కూడా ప్రజాల సంపదగా ఉంచకుండా ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నారని నేడు పరిశ్రమలకు నెలకొల్పడానికి భూములను విచ్చలవిడిగా కార్పొరేట్ సంస్థలకు అనేక రకాల రాయితీలతో కట్టబెడుతూ ప్రజా సంపదను కూని చేస్తున్నటువంటి పాలకుల విధానాలపై ప్రజలను పోరాటాలకు తీసుకురావాలని పాలకుల వినాశకర విధానాలపై ప్రజలను చైతన్యం చేయటమే భీష్మారావు నిజమైన నివాళి అని ఆ విధంగా ఈ ప్రాంత పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం చింతూరు మండల కార్యదర్శి పలపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ కుటుంబ సభ్యులు బత్తుల లెనిన్ కుమార్తె సృజన అల్లుడు మహేందర్, అన్నదమ్ములు మరియు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రంగమ్మ, లక్ష్మణ్, కారం సుబ్బారావు, మడకం చిన్నయ్య మల్లం సుబ్బమ్మ, పిడగయ్య, చింతా రాంబాబు, బివి రమణ, సోడి చిన్నామి కమల, తదితరులు పాల్గొన్నారు

## మండలి వెంకట కృష్ణారావు మహెూన్నత నాయకుడు

- టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు
- కృష్ణారావు విగ్రహానికి పాగోలు నాయకుల ఘన నివాళి



అవనిగడ్డ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):దివిసీమ పునర్నిర్మాత మండలి వెంకట కృష్ణారావు మహెూన్నత నాయకుడు అని టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి చల్లపల్లి మండలం పాగోలు నుంచి యార్లగడ్డ శ్రీనివాసరావు వినూత్నంగా నివాళు లర్పించారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా కృష్ణారావు రాష్ట్ర ప్రగతికి, దివిసీమ అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ, కృష్ణారావు విగ్రహానికి శాలువాతో సత్కరించి, పూలమాల వేసి పండ్లు బహుకరించారు. జనసేన పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు వేమా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), టీడీపీ గ్రామ అధ్యక్షులు మేకా వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి మల్లంపల్లి శివరామకృష్ణ, యూనిట్ ఇంచార్జి పీవీ రమణ, గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ చింతయ్య నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగం బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), బచ్చు శ్రీహరి,అన్నపరెడ్డి రామదాసు, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, షేక్ బాబావలి, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రావెమ్మోహనరావు, విశ్వనాథపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, లుక్కా శ్రీను, మెగావత్ గోపి, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, కొండవీటి పాండురంగారావు, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, పాగోలు నుంచి కూటమి నాయకులు ముక్కొల్లు రాజు, మెండు సాయి, దేవిశెట్టి దుర్గా నాగేశ్వరరావు, కే.ఆదాము, కొక్కిలిగడ్డ నవీన్, దోనేపూడి గోపి, ఎస్.సురేంద్ర, మోతుకూరి శ్రీరామయ్య, రాజులపాటి సురేష్ బాబు, కే.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు ఆర్డిఓ డౌన్ డౌన్

- దళితులను చిన్న చూపు చూస్తున్న ఆర్డీవో
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తీరుతా
- రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం

జమ్మలమడుగు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) స్థానిక జమ్మలమడుగు పట్టణం పాత బస్టాండ్ నందు ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం.అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయం ఆర్డీవో సాయిశ్రీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు పలికారు. అనంతరం ఏవో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ జమ్మలమడుగు డివిజన్ లో ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం జరపాలని అనేకసార్లు ఆర్డీవో ఆదిమూలం సాయిశ్రీ కి ఫిర్యాదు చేసిన స్పందన లేదని అంతేకాకుండా దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జమ్మలమడుగు డివిజన్ రెవెన్యూ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తీరుతా లేదంటే జమ్మలమడుగు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్డుపై ముక్కు రాసి వారం రోజులు ప్రజలకు బూటు పాలిష్ చేస్తానని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల మా ఆత్మ ధైర్యం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం కచ్చితంగా ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం జరపాలని రాష్ట్రం వల మహానాడు తరపున డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల మీద మానసిక దాడులు భౌతిక దాడులు మహిళల పైన అత్యాచారాలు అనేకమైన సంఘటన జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఆరోజు రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు రక్షణ చట్టాలు కల్పించాడు. అయితే దానిని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి దళిత వాడలో ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పిస్తూ పల్లెనిద్ర ప్రభుత్వ అధికారులు చేయవలసినదని కానీ అలా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. కాబట్టి ఇప్పటికైనా దళిత బిడ్డల ఆత్మగౌరవం కోసం దళిత మహిళల మాన ప్రాణాలను కాపాడుకునే విధంగా చట్టాలను ప్రభుత్వ అధికారులు ప్రతి దళిత వాడలకు వెళ్లి అవగాహన కలిపిస్తే ధైర్యంగా ఎదుర్కోవడానికి సహాయపడిన వారు అవుతారని లేకుంటే మీ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ లో ఉన్నటువంటి చట్టాలు మీకు వర్తిస్తాయని తెలియజేశారు.అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ ప్రతినెల ప్రతి దళితవాడలో పౌరహకుల దినోత్సవం జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ మేము వచ్చే సమయానికి ఆర్డిఓ సాయి శ్రీ కావాలనే కార్యాలయానికి రాకుండా ఏదో సాకులు చెబుతూ ఉంటుందని మండిపడ్డారు. దళితుల ఫిర్యాదుల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. మేము కలెక్టర్ ను కలిసి ఆర్డిఓ ఆదిమూలం సాయి శ్రీ పై ఫిర్యాదు చేస్తామని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా మా మనోభావాలను ఆర్డిఓ సాయి శ్రీ దెబ్బతీస్తుందని ఆయన నిరాశ చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళీ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నంపాటి వెంకట రమణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లి కట్ల సాగర్, రాష్ట్ర సమన్వయకర్త యేసు రత్నం, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సికె కుమార్ జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, యువజన నాయకులు మేరేంద్ర, ముద్దనూరు మండల అధ్యక్షులు శాంతయ్య, నంద్యాల ఇన్చార్జ్ బి. చంద్రశేఖర్, నంద్యాల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నంద్యాల జనరల్ సెక్రెటరీ ఏ. చక్రవర్తి, రుద్రవరం మండల అధ్యక్షులు రామస్వామి, రుద్రవరం మండలం ఉపాధ్యక్షులు బ్రహ్మం, ఆళ్లగడ్డ అధ్యక్షులు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎదురు మొండి బ్రిడ్జి కి మోక్షం

- త్వరలో దివిసీమ ప్రజల కల సాకారం
- ఎదురు మొండి బ్రిడ్జి నిర్మాణానికి వీడిన చిక్కు ముళ్ళు
- బ్రిడ్జి నిర్మాణానికి అంగీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అవనిగడ్డ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):ఎన్నో దశాబ్దాలుగా దివి సీమప్రజలు కోరుకుంటున్న బ్రిడ్జి నిర్మాణ కల నెరవేరబోతుంది గతంలో నాబార్డ్ నిధులు మంజూరు అయినప్పటికీ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదు ఉప ముఖ్యమంత్రి అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను పర్యటన సందర్భంగా మరోసారి ఈ విషయం వెలుగులోకి వచ్చింది ఈ విషయమై ఈరోజు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అధ్యక్షతన డిప్యూటీ సీయం కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎం ఎల్ ఏ బుద్ధ ప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సుమారు పది గ్రామాల ప్రజలు తమ ప్రతి అవసరానికి పంటు ద్వారా ప్రయాణం చేయాల్సి వస్తుంది. గర్భిణీ స్త్రీలకు సరైన సహాయం అందే పరిస్థితి లేదు. తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో జిల్లా యంత్రాంగం సహాయ పనులకు కూడా ఇబ్బంది జరుగుతోంది. గతంలో మంజూరు అయిన 109 కోట్లకు అదనంగా అవసరం అయిన మరో 51 కోట్ల ను రాష్ట్ర మూలధన పెట్టుబడుల పై ప్రత్యేక సహాయం ద్వారా మంజూరు చేయించడానికి ఉప ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇందుకు అవసరం అయిన పర్యావరణ అనుమతుల శాఖ కూడా పవన్ కళ్యాణ్ దగ్గర ఉండటం వలన అందుకు అవసరమైన అనుమతులు వెంటనే వచ్చే అవకాశం ఉంది. త్వరలో నిధులు మంజూరు కాగానే సంబందించిన ఎస్టిమేట్స్ తయారుచేసి పనులు ప్రారంభించడం జరుగుతుంది. ఎదురు మొండి బ్రిడ్జికి సాస్కి నిధులు మంజూరు చేసినందుకు గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ఎంపీ బాలశౌరి మరియు అవనిగడ్డ ఎం ఎల్ ఏ బుద్ధ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియ చేశారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 6 మంది సభ్యుల ముఠా అరెస్ట్

అందరి పైనా నాన్ బెయిలబుల్ కేసులు కడప, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణం లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 6 మంది సభ్యుల ముఠా అరెస్ట్. రూ. 6,28,000-00 నగదు, 8 సెల్ ఫోన్ లు, 4 ద్వారా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు.పదుల సంఖ్యలో కరెంట్ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయిస్తూ బెట్టింగ్ వెబ్సైట్ కు లింక్ చేసి, క్రికెట్ బెట్టింగ్ ద్వారా వ్యవస్థీకృత ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఠా.అందరి పైనా నాన్ బెయిలబుల్ కేసులు.ఒక సారి వ్యవస్థీకృత నేరము నమోదైతే యువకుల బంగారు భవిష్యత్తు అంధకారమే.అసాంఘీక కార్యకలాపాలకు సంబంధించిన ప్రతి పై గట్టి నిఘా.బెట్టింగ్ నిర్వాహకులు ఎంతటి వారైనా మా నిఘా నుండి తప్పించుకోలేరు.జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ అన్నారు.ప్రొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి %ఙూ% శ్రీమతి పి భావన మరియు ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యం లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో 3-11-2025 వ తేదీన చాపాడు మండలం చిన్న గురవలూరు గ్రామానికి చెందిన పెదమల్ల జగన్ అను నతను, తన ద్వారా బెంగుళూరు కేంద్రముగా క్రికెట్ బెట్టింగ్నిర్వహిస్తున్న ముఠా వాళ్ళు ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు సహకరించనందున అతని పై దాడి చేసి అతని కార్డు లాక్కొనగా ప్రొద్దుటూర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడమైనది. విచారణలో బెంగుళూరులో నడుపుతున్న, ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన వీర శంకర్, చంద్ర అనువారు అను వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున, పై వీర శంకర్, చంద్ర అనువారు తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని తమకు తెలిసిన, ఇపుడు పట్టుపడిన చెన్న కృష్ణ, నరేంద్ర, మేరువ హరి, సుధీర్ కుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రవి తేజ అనువారి ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలినది. ఈ బ్యాంకిలకు అకౌంట్లు పొందుపరచమని సంబంధిత బ్యాంక్ వారిని కోరడమైనది.ప్రస్తుతానికి బ్యాంకిల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన రూ. 8.7 లక్షల రూపాయలు ఫ్రీజ్ అయివున్నాయి. ఇలా అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనదిపై ముఠా గురించి కచ్చితమైన సమాచారం రాగా ఈ దినం అనగా 5-11-2025 ఉదయం పై కేసులోని 6 మంది ముద్దాయిలను ప్రొద్దుటూరు లో అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 సెల్ ఫోన్లు అక్రమ లావా దేవిలకు ఇన్స్పెక్టర్ధనుంజయుడు,రాఘవేంద్ర రెడ్డి మరియు వారికి సహకరించిన వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయుడం జరుగుతుంది. అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు :1. ఆర్ల చెన్న కృష్ణ లింగా పురం గ్రామము, ప్రొద్దుటూర్ మండలం 2. దగదారి నరేంద్ర, కాలనీ ప్రొద్దుటూర్ 3. మేరువ హరి, ఈశ్వర్ రెడ్డి నగర్, ప్రొద్దుటూర్ 4. ఇల్లూరి సుధీర్ కుమార్ రెడ్డి, నెహ్రూ రోడ్ ప్రొద్దుటూర్5. పళ్లపోతుల కృష్ణా రెడ్డి, మోడమ్



పల్లె, ప్రొద్దుటూర్ 6. సత్నా రవితేజ, దొరసానిపల్లి, ప్రొద్దుటూర్ మండలం. ముఖ్య నిర్వాహకులైన పరారీలో వున్న వీర శంకర్, చంద్ర లను అరెస్టు చేయుటకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు.

## ప్రొద్దుటూరులో మొదలైన రాచమల్లు దీక్ష



ప్రొద్దుటూరు, నవంబర్ 05, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మున్సిపల్ ఖజానాకు చెల్లించేంతవరకు దీక్షలు కొనసాగిస్తామని బుధవారం మున్సిపల్ ఆఫీసు వద్ద రిలే నిరాహారా దీక్షలను ప్రారంభించారు. వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొమ్మును దోచుకోవడం సరికాదన్నారు. ఆయనతో పాటు బుధవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు జరిగే ఈ నిరాహార దీక్షలో రాచమల్లు తోపాటు వైయస్సార్ టి.యు.సి నియోజకవర్గ అధ్యక్షులు ఖాజాపీర్, 9వ వార్డు కౌన్సిలర్ సత్యం, నిరాహార దీక్ష చేస్తున్న వారిలో ఉన్నారు మరియు నియోజకవర్గానికి చెందిన ప్రజలు, పలువురు వై.యస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు శాలువాలు, పూలదండలతో ఈ దీక్షకు మద్దతు తెలిపారు.

## రామలింగేశ్వర నగర్ లో వనభోజన కార్యక్రమం.

కర్నూలు నవంబర్ 5 వుదయం ప్రతినిధి: కర్నూల్ పట్టణం రామలింగేశ్వర నగర్ లోని పార్కులో వనభోజన కార్యక్రమం 44 వ వార్డ్ కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వన భోజన కార్యక్రమం ను మొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు ఈ వనభోజన కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా చేస్తున్నామన్నారు. ప్రజల నుంచి మంచి మద్దతు లభించింది అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం ను మరింత పెద్ద ఎత్తున చేస్తామన్నారు. కానీ ఈ సంవత్సరం వనభోజనాలను మొదలుపెట్టడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, అప్పారావు, లక్ష్మీపతి, టీ.భాస్కర్ రెడ్డి, అంకిరెడ్డి, మాధవ నాయుడు, కే. భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, శశి రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, అంకిరెడ్డి, బోరు నారాయణరెడ్డి, శివ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.